RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :160 ఆదివారం , సెప్టెంబర్ 28, 2025, పేజీలు -20 వెల :5/-




# రెయిన్ అలర్ట్..

## తెలంగాణలో భారీ వర్షం

## నీట మునిగిన ఎంజీబీఎస్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లా ల్లో వర్షం దంచికొడు తోంది. జయ శంకర్ భూపాలపల్లి , సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షం ధాటికి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి వాగులు. వాన దంచికొడుతుండటం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహ ముత్తారం మండలంలోని ములు గుపల్లి - అంకుసాపూర్ గ్రామాల మధ్యలోని వాగు పొంగుతోంది. ఈ క్రమంలో బైక్‌తో వాగు దాటేందుకుయత్నించాడు ఓ యువకుడు. వాగు దాటుతుండగా - మిగతా2లో




## సజ్జనార్ కీలక సూచన

-ఎంజిబిఎస్ నుంచి బయలుదేరే బస్సులను హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సంస్థ నడుపుతోందని
-పొరపాటున ఎవరైనా ప్రయాణికులు ఎంజిబిఎస్‌కు వస్తే.. వారిని తరలించేందుకు అవసరమైనన్నీ లోకల్ బస్సులు అందుబాటులో (2లో)

## హైదరాబాద్ ఓల్డ్ సిటీ కాదు..

# ఒరిజినల్ సిటీ

## టూరిజం కాంక్లేవ్‌లో తెలంగాణకు రూ.15,279 కోట్ల పెట్టుబడులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా టూరిజంకు ఒక పాలసీ లేదని, తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత టూరిజంకు ప్రత్యేక పాలసీ తీసుకువచ్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాజాగా టూరిజం కాంక్లేవ్‌లో తెలంగాణకు రూ. 15,279 కోట్ల పెట్టుబడులతో పాటు 50 వేల మందికి ఉపాధికి సంబంధించి ఒప్పందాలు జరిగాయి. మొత్తం 30 ప్రాజెక్టులకు సంబంధించి రూ.15,279 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు . ఈ పెట్టుబడులతో 19, 520 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు రాబోతున్నాయని, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుందని, మొత్తం 50,000 మందికి ఉపాధి అవకాశాలు కలుగబోతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ పెట్టుబడులతో 10,000 కొత్త హోటల్ గదులు, థీమ్ పార్కులు, ఫిలిం టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్స్ అభివృద్ధితో తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యాటక రంగంలో రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావును అభినందించారు.

## విద్యార్థులకు నైపుణ్యాలు అవసరం

### తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) యువతకు నైపుణ్యం అందించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి. మల్లెపల్లిలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదట 1956లో ఐటీఐలను ప్రారంభిం - మిగతా2లో

## అప్పుడు రజినీకాంత్...
## ఇప్పుడు గజినీకాంత్: హరీష్ రావు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క బాండు పేపర్‌పై సంతకాలు పెట్టి ఎన్నికల హామీలు ఇచ్చారని.. కానీ ఎన్నికల హామీలపై ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు హరీశ్‌రావు. కాంగ్రెస్ బకాయి కార్డులను ఇంటింటికీ పంచుతామని చెప్పుకొచ్చారు. బాకీ కార్డు చూపించి ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ప్రభుత్వ ఉద్యోగులు, ఆటో కార్మికులు, వ్యవసాయ కార్మికులు సైతం మోసపోయారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి.. ఎన్నికల ముందు రజనీకాంత్.. ఎన్నికల తర్వాత గజినీకాంత్ మాదిరిగా మారిపోయారని ఎద్దేవా చేశారు. - మిగతా2లో




## ప్రజల పక్షం ఉంటాం..
## ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తాం

-డీజీపీ శివధర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా డీజీపీగా అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి శివధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ(శనివారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో శివధర్ రెడ్డి మాట్లాడారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానని ఉద్ఘాటించారు. ఇంటెలిజెన్స్‌లో ఎస్పీ స్థాయి నుంచి డీజీ స్థాయి దాకా పనిచేశానని.. - మిగతా2లో

## మూసీ పరివాహక ప్రాంతాల్లో హైడ్రా సహాయక చర్యలు..




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణతోపాటు హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలు దంచికొడుతుండటంతో మూసీ పరివాహక ప్రాంతాలకు వరద భారీగా పోటెత్తింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని జంట జలశయాల (హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్) గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు అధికారులు. నగరంలోని మహత్మాగాంధీ బస్సు స్టేషన్ కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. - మిగతా2లో



## ఓటు చోరీపై మహేష్ గౌడ్ సంచలన ఆరోపణలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఓటు చోరీ తోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడోసారి అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటు చోరీ జరిగిందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు - మిగతా2లో

### రాష్ట్ర సాధనకు పోరాట బాటలు వేసిన
## మహోనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిన పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. శనివారం రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిన పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ - మిగతా2లో



## గ్రూప్-2 అభ్యర్థులకు
# గుడ్ న్యూస్




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు గుడ్ న్యూస్. గ్రూప్-2 ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగలోపే తుది ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## బిహార్‌లో పర్యటించనున్న ఈసీ..

### అక్టోబర్ 5 తర్వాత ఎన్నికల ప్రకటన

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)




బిహార్ అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతను సమీక్షించేందుకు ఎన్నికల కమిషన్ వచ్చేవారంలో ఆ రాష్ట్రంలో పర్యటించనుంది. దీంతో పోల్ షెడ్యూల్‌పై అధికార ప్రకటనకు కౌంట్?డౌన్ మొదలవుతుంది. అక్టోబర్ 4,5 తేదీల్లో రెండ్రోజుల పాటు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పాట్నాలో పర్యటిస్తారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఇతరులతో సమావేశమవుతారు. ఎన్నికల కమిషన్ నవంబర్ 22వ తేదీలోగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అక్టోబర్ 5వ తేదీ తర్వాత ఏ క్షణంలోనైనా ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించే అవకాశం ఉంది. ఎన్నికల వర్గాల సమాచారం ప్రకారం ఈసీ నియమించిన పోలీస్, ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లతో అక్టోబర్ 3న - మిగతా2లో

### చొరబాట్లకు సిద్ధంగా సరిహద్దుల్లో ఉగ్రవాదులు..
## బీఎస్ఎఫ్ ఐజీ వెల్లడి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కశ్మీర్ లోయలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్ల వద్ద కాపు కాస్తున్నాయని బీఎస్ఎఫ్ కశ్మీర్ ఫ్రాంటియర్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు నిఘా వర్గాల నుంచి తమకు సమాచారం ఉన్నట్టు చెప్పారు. అయితే ఉగ్రమూకల ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. 'శీతాకాలం రావడానికి ముందు చొరబాటుదారులు కశ్మీర్ లోయలోకి ప్రవేశించేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. నవంబర్ వరకూ ఈ రెండు నెలల్లో -మిగతా2లో



## 'మెట్రో'లో ప్రయాణించిన మంత్రి శ్రీధర్ బాబు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నగరవాసుల 'మెట్రో' అనుభవాలను స్వయంగా తెలుసుకునేందుకు శనివారం మెట్రో రైలులో ఆకస్మికంగా ప్రయాణించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నగరవాసుల 'మెట్రో' అనుభవాలను స్వయంగా >>2లో

# సజ్జనార్ కీలక సూచన

**-మొదటి పేజీ తరువాయి:** మూసీ నదికి భారీ వరద కారణంగా ఎంజిబిఎస్ ప్రాంగణంలో భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో అక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ నేపథ్యంలో ఆర్టిసి ఎండి సజ్జనార్ ఎక్స్ వేదికగా ప్రయాణికులకు సూచనలు ఇచ్చారు. ఎంజిబిఎస్ నుంచి బయలుదేరే బస్సులను హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సంస్థ నడుపుతోందని సజ్జనార్ తెలిపారు. "ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపునకు వెళ్లే సర్వీసులు జెబిఎస్ నుంచి నడుస్తున్నాయి. వరంగల్, హనుమకొండ వైపునకు వెళ్లే బస్సులు ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్తున్నాయి. సూర్యాపేట, నల్గొండ, విజయవాడ వైపు వెళ్లే బస్సులు ఎల్బీనగర్ నుంచి మహబూబ్‌నగర్, కర్నూలు, బెంగళూరు వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్ నుంచి వెళ్తున్నాయి" అని సజ్జనార్ పేర్కొన్నారు. పొరపాటున ఎవరైనా ప్రయాణికులు ఎంజిబిఎస్‌కు వస్తే.. వారిని తరలించేందుకు అవసరమైనన్నీ లోకల్ బస్సులు అందుబాటులో ఉంచామని తెలిపారు. వారిని ఆయా బోర్డింగ్ ప్రాంతాలకు లోకల్ బస్సుల్లో తరలించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వర్షాలు, వరద తగ్గుముఖం పట్టేవరకూ ఎంజిబిఎస్‌కు రావొద్దు అని విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల ముందు రజనీకాంత్.. తర్వాత గజినీకాంత్ .. రేవంత్‌పై హరీశ్‌రావు మాస్ సెటైర్లు

**-మొదటి పేజీ తరువాయి:** రేవంత్.. చీఫ్ మినిస్టర్ కాదు.. రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్ అని సెటైర్లు గుప్పించారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేసే పనిలో రేవంత్‌రెడ్డి బిజీగా ఉన్నారని ఆక్షేపించారు. ఆరు గ్యారెంటీలపై తెలంగాణ అసెంబ్లీలో చర్చిదామంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిపోయారని దెప్పిపొడిచారు. మార్పు మార్పు అంటూ ప్రజలను రేవంత్‌రెడ్డి ఏమార్చారని విమర్శించారు. ఎన్నికల ముందు గల్లీ గల్లీ తిరిగిన గాంధీలు.. ఇప్పుడు ఎక్కడ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలు ప్రశ్నిస్తారని గాంధీలు హైదరాబాద్‌కు రాకుండా ముఖం చాటేశారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

## మూసీ పరివాహక ప్రాంతాల్లో హైడ్రా సహాయక చర్యలు

**-మొదటి పేజీ తరువాయి:** ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాల్లో హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రిటర్నింగ్ వాల్ పడిపోవడంతో ఎంజీబీఎస్‌కు వరద పోటెత్తిందని చెప్పుకొచ్చారు. ఎంజీబీఎస్‌లో డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఎంజీబీఎస్‌లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చిందని పేర్కొన్నారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. వరద తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. మూసీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అప్రమత్తం చేశారు.

## బిహార్‌లో పర్యటించనున్న ఈసీ..

**-మొదటి పేజీ తరువాయి:** అక్టోబర్ 5 తర్వాత ఎన్నికల ప్రకటన ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లతో అక్టోబర్ 3న ఢిల్లీలో సమావేశం ఉంది.బిహార్‌లో చేపట్టిన ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్తికాగానే ఈసీ పర్యటన ఉండనుంది. ఓటర్ల ముసాయిదా జాబితాలో 7.24 కోట్ల మంది ఓటర్లు చోటుచేసుకోగా, వివిధ కారణాల వల్ల 65 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. దీనిపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలు తెలియజేయడానికి సెప్టెంబర్ 1వ తేదీ వరకూ గడువు ఉంది. గడువు ముగియగానే తుది జాబితాను ఈసీ ప్రకటించనుంది.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పేర్కొ న్నారు. స్వచ్ఛత హీసేవాలో భాగంగా శనివారం రాత్రి నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఎకో ఫ్రెండ్లీ బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ అరుణశ్రీ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రామ గుండం అభివృద్ధిలో జరుగుతున్న మార్పును గమనించి ప్రతి మహిళ అండగా నిలువాలన్నారు. సమాఖ్యలవారీగా బతుకమ్మలకు బహుమతు లు అందజేశారు. శాంతి సమాఖ్య, వెన్నెలసమాఖ్యలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు, తృతీయ బహుమతి సిరివెన్నెల సమాఖ్యలకు లభించాయి. అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, ఈఈ రామన్, మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక, సీఓలు, పీఆర్పీ పాల్గొన్నారు.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త బాధ్యతతో పని చేయాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సూచించారు. క్యాంపు కార్యాలయంలో అంతర్గాం, పాలకుర్తి మండలాల ముఖ్య నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ప్రతి కార్యకర్త కష్టప డి పని చేయాలని, ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారికి సంక్షేమ కార్యక్రమాలు చేరేలా చూడాలన్నారు.

# తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-మొదటి పేజీ తరువాయి:** 1956లో ఐటీఐలను ప్రారంభించారని గుర్తుచేశారు.ఐటీఐలు నిర్వీర్యం..మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాన్ని అందించాలన్న ఆలోచన గత ప్రభుత్వాలు చేయలేదని చెప్పుకొచ్చారు. కోర్సులను అప్‌గ్రేడ్ చేయకపోవడంతో కాలక్రమేనా ఐటీఐలు నిర్వీర్యమయ్యాయని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ఐటీఐలను పునరుద్ధరించాలనే ఆలోచన చేశామని వివరించారు. ఇవాళ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడ్ చేశామని తెలిపారు. సంకల్పం ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇవాళ ప్రారంభించుకున్న 65 ఏటీసీలే నిదర్శనమని ఉద్ఘాటించారు. తెలంగాణలో 65 ఏటీసీలను పూర్తి చేశామని తెలిపారు. నేడు మరో 51 ఏటీసీలను మంజూరు చేశామని అన్నారు. ఏడాదిలోగా 51 ఏటీసీల నిర్మాణం పూర్తి చేస్తామని నొక్కిచెప్పారు. నైపుణ్యం లేకపోతే సర్టిఫికెట్లు ఎందుకూ ఉపయోగపడవని చెప్పుకొచ్చారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి యువతకు నైపుణ్యాన్ని అందించాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. నైపుణ్యంపై యువత ఫోకస్ పెట్టాలి.. 'సాంకేతిక నైపుణ్యంపై యువత ఫోకస్ పెట్టాలి. జర్మనీ, జపాన్ దేశాలు కూడా మన ముందు మోకరిల్లే రోజు వస్తుంది. చదువు ఒక్కటే మీ తలరాతను మారుస్తుంది. మీ తలరాతలు మారాలంటే అది మీ చేతుల్లోనే ఉంది. మా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుని సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోండి. డ్రగ్స్, గంజాయి ఈ సమాజానికి పట్టిన చీడ.. వ్యసనాలకు బానిస కాకండి. తల్లిదండ్రులకు బాధను మిగల్చకండి. ఏటీసీల్లో చదువుకున్న విద్యార్థులకు ఆర్టీసీలో అప్రంటీస్ ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి సూచిస్తున్నా. ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతీ నెలా రూ.2 వేలు స్కాలర్‌షిప్ అందించేలా ఆర్థికమంత్రిని ఒప్పిస్తాం. ఈ బాధ్యతను మంత్రి శ్రీధర్ బాబు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. యువత భవిష్యత్ కోసం మేము ప్రణాళికలు రచిస్తున్నాం. ఉద్యోగ అవకాశాలను ఇచ్చేందుకు జపాన్ సిద్ధంగా ఉంది. మనిషికి తెలివి, పని చేసే కమిట్‌మెంట్ ఉంటే.. ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం. మీ భవిష్యత్‌కు పునాదులు వేస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రెయిన్ అలర్ట్.. తెలంగాణలో భారీ వర్షం

**-మొదటి పేజీ తరువాయి:** వాగు దాటుతుండగా ద్విచక్రవాహనంతో సహా వాగులో కొట్టుకుపోయాడు సదరు యువకుడు. ఈత రావడంతో స్థానికుల సహాయంతో సురక్షితంగా బయటపడ్డాడు యువకుడు. అయితే బైక్ కొట్టుకుపోయింది.సంగారెడ్డి జిల్లాలో..సంగారెడ్డి జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. నిజాంపేట్ - బీదర్ 161బీ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. దీంతో నారాయణఖేడ్ - బీదర్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. వర్షం తగ్గేవరకు ప్రజలు బయటకు రావద్దని అధికారులు సూచించారు. తొగర్‌పల్లిలో పొంగుతున్న చెరువు...సంగారెడ్డి జిల్లాలో భారీ వర్షాలకు కొండాపూర్ మండలంలోని తొగర్‌పల్లిలో గల చెరువు పొంగిపొర్లుతోంది. వరదల్లో చిక్కుకున్న చెరువుకు అవతలి వైపు సుమారు 45 మంది నివాసం ఉంటున్నారు. రాత్రి నుంచి రవాణా, విద్యుత్ సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోయాయి. వరద పెరుగుతోండటంతో కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. తమను వెంటనే కాపాడాలంటూ.. టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డికి, అధికారులకు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు. పడవ సహాయంతో బయటకు తీసుకువచ్చారు స్థానికులు. బాధిత కుటుంబాలకు స్థానిక పాఠశాలలో ఆశ్రయం కల్పించారు. సహాయక చర్యలను దగ్గరుండి పరిశీలించారు నిర్మలా జగ్గారెడ్డి.

# ప్రజల పక్షం ఉంటాం.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తాం

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్రంపై తనకు పూర్తి అవగాహన ఉందని వ్యాఖ్యానించారు. పోలీస్ విభాగంలో అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు డీజీపీ శివధర్ రెడ్డి. డ్రగ్స్ పై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చాలా చర్యలు తీసుకుందని.. ఈగల్ టీం కూడా చాలా స్ట్రాంగ్‌గా పనిచేస్తోందని నొక్కిచెప్పారు. డ్రగ్స్ ఒక మహమ్మారి లాగా మారిందని.. ఒక పోలీసుతోనే దీన్ని నిర్మూలన కాదని.. ప్రజల నుంచి కూడా పెద్దఎత్తున సహకారం కావాలని తెలిపారు. సైబర్ క్రైమ్ సెక్యూరిటీ లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ మోసాలు, సైబర్ సెక్యూరిటీ సమస్య దేశం మొత్తం పెద్ద సమస్యగా మారిందని చెప్పుకొచ్చారు. మన దగ్గర ఉన్నటువంటి సైబర్ సెక్యూరిటీ బ్యూరోతో నేరాలను చాలావరకు అరికడుతున్నామని వెల్లడించారు డీజీపీ శివధర్ రెడ్డి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిజాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. ప్రజల పక్షానే తాము ఉంటామని.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణ కోసం అన్ని శాఖల అధికారులతో కోఆర్డినేషన్ చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తామని అన్నారు. సైబర్ నేరాలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కృషి చేస్తోందని వెల్లడించారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సంబంధాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తామని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఓటు చోరీపై మహేష్ గౌడ్ సంచలన ఆరోపణలు

**-మొదటి పేజీ తరువాయి:** ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని పేర్కొన్నారు మహేష్ కుమార్ గౌడ్. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీపీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకూ ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు చోరీ ఉందని ఆరోపించారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. ఓటు చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు చోరీని అరికట్టాలని కోరారు. ఓటు చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# రాష్ట్ర సాధనకు పోరాట బాటలు వేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిన పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిన పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. శనివారం రవీంద్రభారతిలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని త్యజించిన మహనీయుడని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక గొప్ప నాయకుడని, ఆయన తన జీవితాన్ని ప్రజల సేవకే అంకితం చేశారన్నారు. గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని మంత్రి పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి పాలనసాగిస్తున్నారని, కొండా లక్ష్మణ్ గురించి భవిష్యత్తు తరాలకు తెలిసేలా హార్టికల్చర్ యూనివర్సిటీకి, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టామని మంత్రి తుమ్మల తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా చేనేత కార్మికుల రుణమాఫీ చేశామని చేనేత రంగాన్ని ప్రోత్సహించటానికి సీఎం రేవంత్ రెడ్డి చొరవతో బతుకమ్మ చీరల వర్క్ ఆర్డర్ తో చేనేత కార్మికులు నిలదొక్కుకునేలా ప్రజా ప్రభుత్వం చేనేత రంగానికి అండగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

## చొరబాట్లకు సిద్ధంగా సరిహద్దుల్లో ఉగ్రవాదులు.. బీఎస్ఎఫ్ ఐజీ వెల్లడి




**-మొదటి పేజీ తరువాయి:** నవంబర్ వరకూ ఈ రెండు నెలల్లో చొరబాట్లకు అవకాశాలు ఉంటాయి. ఎందుకంటే ఆ తర్వాత ఆరు నెలలు చొరబాట్లకు అంతగా అవకాశం ఉండదని ఉగ్రమూకలకు బాగా తెలుసు. వారి యత్నాలను భగ్నం చేసేందుకు భద్రతా బలగాల అప్రమత్తంగా ఉన్నాయి' అని బీఎస్ఎఫ్ ఐజీ తెలిపారు. బాందిపొరా, కుప్వారా సెక్టార్లలోని ఎల్ఓసీ మీదుగా ఉన్న ల్యాంచ్ ప్యాడ్‌లలో ఉగ్రవాదుల ఉనికి ఉన్నట్టు గుర్తించామని తెలిపారు. వారు సమయం కోసం వేచిచూస్తున్నారని, అయితే ఆర్మీ, బీఎస్ఎఫ్ అధునాతన నిఘా సాధనాలతో ఎల్ఓసీ వెంబడి గట్టి పట్టుతో ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది ఇంతవరకూ రెండు చొరబాటు యత్నాలను భద్రతా బలగాలు విఫలం చేశాయని తెలిపారు.

## 'మెట్రో'లో ప్రయాణించిన మంత్రి శ్రీధర్ బాబు



**-మొదటి పేజీ తరువాయి:** స్వయంగా తెలుసుకునేందుకు శనివారం మెట్రో రైలులో ఆకస్మికంగా ప్రయాణించారు. సాధారణ ప్రయాణికుడిలా టికెట్ కొని, తూర్పున ఉన్న నాగోల్ స్టేషన్ నుండి పశ్చిమాన ఉన్న ఐటీ కారిడార్ రాయదుర్గం వరకు ప్రయాణించారు. మెట్రో సేవలు, సౌకర్యాలు, స్టేషన్లలో భద్రత, రవాణా సవాళ్లు, ట్రాఫిక్ తదితర అంశాలపై ప్రయాణీకులతో ముచ్చటించారు. ప్రజలకు మెరుగైన, వేగవంతమైన రవాణాను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ప్రయాణీకులకు వివరించారు. నగరంలో ప్రజా రవాణా బలోపేతానికి ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలు, మెట్రో ఫేజ్ - 2 విస్తరణ, ఆర్ఆర్ఆర్, ఇతర భవిష్యత్తు ప్రణాళికలను ప్రయాణీకులకు వివరించారు. సలహాలు, సూచనలు స్వీకరించారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, ప్రశంసలను తీసుకుంట్లుగానే విమర్శలను స్వీకరిస్తామని చెప్పారు. భవిష్యత్తు తరాల కోసం పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలని, రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**- పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మన్, ఎంఎల్ఏ సంజయ్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 27

తెలంగాణ తొలి స్వాతంత్ర్య సమరయోధుడు దేశంలో బాపూజీ అని గౌరవం దక్కిన రెండో వ్యక్తి. దేశ సేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణ అంగడి బజార్ లో విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది. 1969లో తొలి దశ పోరాటంలో కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ.దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన వేల ఆ స్వప్నాన్ని మాత్రం ఆయన చూడలేక పోయారు. ఉద్యమాలతో పాటు ప్రజా ప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం తపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్స్ అల్లే గంగ సాగర్, దాసరి లావణ్య ప్రవీణ్, వీరబత్తిని శ్రీనివాస్, ధ్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు, పోప సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కడక్ షార్ట్ ఫిల్మ్ వెబ్ సీరిస్‌ను విడుదల చేసిన నాయిని

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 27

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కడక్ షార్ట్ ఫిల్మ్ వెబ్ సీరిస్ ను, పోస్టర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ శ్రమను నమ్ముకుని పనిచేస్తే వారిని విజయం వరించడం ఎలా జరుగుతుందో కళ్ళకు కట్టినట్లు కడక్ షార్ట్ ఫిల్మ్ లో చూపించారని అన్నారు. తను చేసే వృత్తి పట్ల ప్రతీ ఒక్కరికీ గౌరవం ఉండాలనే అంశం పైన కడక్ షార్ట్ ఫిల్మ్ వెబ్ సీరిస్ ను



రూపొందించామని ఆ చిత్ర నిర్మాత, దర్శకులు ఐదులాపురం సనత్ కుమార్ తెలిపారు. హనుమ కొండ నగరంలో తనదైన గెటప్‌లో చాయ్ అమ్ము కుని జీవనం సాగించే ఒక వ్యక్తి యొక్క బయో ను ఈరోజు షార్ట్ ఫిల్మ్ వెబ్ సీరిస్ లో చూపించామని , అందరూ తాము చేస్తున్న పనిలో నలుగురికి ఆదర్శం గా నిలుస్తూ విజయం పొందాలని కోరుతూ ఈ వెబ్ సీరిస్ లో మొదటి బాగాన్ని ఈరోజు విడుదల చేసామని దర్శకులు సనత్ కుమార్ తెలిపారు. సనత్ ఫిల్మ్ ఫ్యాక్టరీ ద్వారా ఎంతో మంది సీనియర్, నూతన కళాకారులకు అవకాశం కల్పిస్తున్నామని సనత్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకన్న, ఈ చిత్రం ఎడిటర్ కందగట్ల వికాస్, నటీనటులు జంగా. రఘువీర్ యాదవ్, నాగబెల్లి అరుణ్ కుమార్, లావణ్య, చంద్రశేఖర్, కే పీ రావల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పై ప్రజా వేదిక

వాంకిడి ,సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ రవి యాదవ్ ఆధ్వర్యం లో శుక్రవారం ఉపాధి హామి పథకం పై 15వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. కార్య క్రమంలో సామాజిక తనిఖీ టీం మేనేజర్ వేణు, ఫిర్యాదుల అధికారి సాయి శ్రీ సామాజిక తనిఖీ చేశారు .మండలంలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు మొత్తం 7.91 కోట్లు ఉపాధి హామి కూలీలకు ఖర్చు అయినట్టు ఏపిఓ శ్రవణ్ తెలిపారు. ఉపాధి హామీ పనులపై క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామ కార్యదర్శులు, టీ.ఏలను సామాజిక తనిఖీ అధికారులు సమగ్రంగా ప్రశ్నలు అడిగారు. వేతన చెల్లింపుల్లో ఆలస్యం, పనుల్లో లోపాలు, కనీస వసతుల పై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.




రూ.3.98 లక్షల నిధుల దుర్వినియోగం జరిగిందని సామాజిక తనిఖీ అధికారులు తెలిపారు. నిధుల అవకతవకలకు పాల్పడ్డ సోనాపూర్ క్షేత్ర స్థాయి సిబ్బందిని సస్పెండ్ చేయగా, కొన్ని గ్రామాల క్షేత్ర స్థాయి సిబ్బందిపై 55,500 జరిమానా విధించారు. నిధుల దుర్వినియోగం సత్వరమే రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు. పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కూలీలు డిమాండ్ చేశారు. మహిళల సమస్యల పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని



సామాజిక తనిఖీ అధికారులు ఉపాధి హామీ సిబ్బందికి సలహాలు ఇచ్చారు. భవిష్యత్తులో ఉపాధి హామీ పనులలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని కూలీలకు స్టేట్ టీం అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జబోరే పెంటయ్య, ఎంపీడీవో జావిద్, గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం టీ ఏ లు, క్షేత్రస్థాయి సిబ్బంది,మేటీలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో 43 బృందాలచే 13 మండలాలలో దాడులు

**- అధిక వడ్డీలతో రైతులు ప్రజల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారుల పై కఠిన చర్యలు**

**- వ్యవసాయ భూములు తాకట్టు పెట్టుకుని, భూములు రాయించుకొని వడ్డీలకిస్తున్న వడ్డీ వ్యాపారాలు.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 27 :-

13 మండలాలలో దడులు 10 పోలీస్ స్టేషన్లో పరిధిలో 18 కేసులు నమోదు చేయడం జరిగింది. ఆకస్మిక దాడులతో వడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, చెక్కులు, పాస్ బుక్కులు, బాండ్ పేపర్స్, సేల్ డేట్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. నార్నూర్ నందు బంగారం కొదువ పెట్టుకుని అధిక వడ్డీకిస్తున్న వ్యాపారి వద్ద నుండి 12 గ్రాముల బంగారం,235 గ్రాముల వెండి స్వాధీనం. రైతులు అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిండి పీడుస్తున్న వడ్డీ వ్యాపారులపై కొరడా జలుపించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో ఏకకాలంలో 13 మండలాలలో 43 బృందాలచే ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 10 మండలాలలో దాదాపు 18కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. వ్యవసాయ భూములు తాకట్టు పెట్టుకుని, వ్యవసాయ భూములు తమ పేర్లపై రాయించుకొని



వడ్డీ నిర్వహిస్తున్న వడ్డీ వ్యాపారుల పై దాడులు. దాడులలో వడ్డీ వ్యాపారాల వద్ద నుండి ప్రామిసరీ నోట్లో బాండ్లు చెక్కుబుక్కులు ఖాళీ పేపర్స్ స్టాంప్ పేపర్స్ సేల్ డేట్స్ లాంటివి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా నార్నూరు మండలం లో బంగారం కుదువ పెట్టుకొని అధిక వడ్డీకి డబ్బుల ను ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి వద్ద నుండి 12 గ్రాముల బంగారం 235 గ్రాముల వెండి స్వాధీనం చేసుకొని, నార్నర్‌కు సంబంధించిన నిందితుడు ఉట్ల రవి ఎస్/ఓ. శంకరయ్య, లక్ష్మీ ప్రసన్న జ్యువెలర్స్, పై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ అక్ర మార్కుల ఆటలు కట్టడం చేయడం జరుగుతుంది. అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని



తెలిపారు. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు, ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు, తలమడుగు పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు, బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్లో నాలుగు కేసులు, బేల పోలీస్ స్టేషన్లో ఒక కేసు, ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో మూడు కేసులు, గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు, నార్నూర్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు, ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్లో ఒక కేసు, ఉట్నూర్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు మొత్తం 18 కేసులు నమోదయాయని వివరాలను వెల్లడించారు. ప్రజల అవసరాలను లబ్ధి చేసుకుంటూ వడ్డీ పేరుతో నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారుల ఆగడాలను అరికట్టేలా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ ఈరోజు ఇలాంటి ఆకస్మిక తనిఖీలను చేపట్టడం జరుగుతుం దని అధిక వడ్డీలకు ఇచ్చే వడ్డీ వ్యాపారులు ప్రజలను మోసం చేయడం మానివేయాలని సూచించారు.

# ఆదిలాబాద్ డిఆర్డిఓ రవీందర్ రాథోడ్‌ను అభినందించిన డిఆర్డిఏ డ్వామా అధికారులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 27 :-

జల సంజయ్ జన ఆదిలాబాద్ జిల్లా మొదటి స్థానంలో ఎంపిక కావడంతో పాటు ప్రతిష్టాత్మక పురస్కారం లభించడంతో పిడి డిఆర్డిఓ చేసిన కృషిని కొని. శుక్రవారం ఉదయం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సెర్ప్ డిఆర్డిఏ కార్యాలయంలో డ్వామా ఏపీడీలు కుటుంబరావు కృష్ణారావు ఏవో సెర్ప్ డిఆర్డిఏ డిపిఎంలు హేమలత రమాకాంత సుగంధ శోభారాణి జ్ఞాను సాయి ప్రసాద్ ఏపీఎంలు శ్రీనివాస్ స్వామి సంతోష్ పద్మ కవిత శుద్ధోధన్. డి ఈ ఓస్ ప్రకాష్ వసీం నారాయణస్వామి జాబ్ సెక్షన్ సిబ్బంది జిల్లా సమాఖ్య అకౌంటెంట్ ప్రవీణ్ సెర్ప్ డ్వామా అధికారులందరు పూల బొకేని అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా షాహిద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక

చారకొండ మండలం జూపల్లి గ్రామంలో భగత్ సింగ్ యువజన సంఘం అధ్యర్యంలో భారత మత ముద్దుబిడ్డ షాహిద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువజన సంఘం సభ్యులు మల్లికార్జున్, శ్రీకాంత్ రాజు,తిరుపతి, అల్లాజి, పవన్, గ్రామ పెద్దలు వెంకటయ్య, రామస్వామితదితరులు పాల్గొన్నారు.

## వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి మేయర్



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 27

వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పరిశీలించింది హనుమ కొండ బాలసముద్రం ప్రాంతంలోని ఏకశిలా పార్క్ ఫ్రీడమ్ ఫ్పార్క్ పలు ప్రాంతాలతో పాటు తనిఖీలు చేపట్టారు. కురుస్తున్న భారీ వర్షాలకు నగరం లోని ప్రాంతాలలో వరద నీరు నిలిచే అవకాశం ఉంటుందని ప్రాంతాలను ఎప్పటికప్పుడు నీటిని తొలగించాలన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిస్తాం

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- పటాన్చెరులో బాపూజీకి ఘన నివాళి**




పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బాపూజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను, ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని సొంత నిధులతో బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న వ్యక్తుల్లో ప్రథముడు బాపూజీ అని కొనియాడారు. తొలి దశ, మలి దశ తెలంగాణ పోరాటంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## శ్రీశైలంలో ఎమ్మెల్యే కృష్ణారావు గెస్ట్ హౌస్ గృహ ప్రవేశానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలంలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన తండ్రి మాధవరం నారాయణరావు జ్ఞాపకార్థం నూతనంగా నిర్మించిన గెస్ట్ హౌస్ గృహప్రవేశ కార్యక్రమానికి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆర్.సతీష్ అరోరా ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెల్లి శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. నియోజకవర్గానికి చెందిన ప్రముఖ భవన నిర్మాణదారు పులి మురళీకృష్ణ, 114 డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, సీనియర్ నేత పాతూరు గోపి, వెల్ది వెంకటేష్ చౌదరి, యువనేత చిక్కం వంశీకృష్ణ, దినేష్ నాయుడు, నాని (సర్వేశ్వరరావు), సురభి రమేష్ రావుతో పాటు జిహెచ్ఎంసికి చెందిన పలువురు పార్టీ కార్పొరేటర్లు, మహిళా నాయకురాళ్ళు, పెద్దసంఖ్యలో నాయకులు హాజరయ్యారు.

తెలంగాణ పత్రిక



## బోధన్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన బోధన్ ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి





తెలంగాణ దినపత్రిక బోధన్. సెప్టెంబర్.27

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని అమ్మదాపూర్ గ్రామానికి సంబంధించిన మహిళలకు డబుల్ బెడ్ రూమ్ 64.ఇళ్ల పట్టాల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుదర్శన్ రెడ్డి గారి చేతుల మీదుగా ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్ వైస్ చైర్మన్ వసంత్ ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా బోధన ఎమ్మార్వో విట్టల్ బోధన్ ఎమ్మెల్యే సుదర్షన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవారు ఇల్లు నిర్మించుకోవాలని వారు మాట్లాడడం జరిగింది.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



గొల్లపల్లి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ తొలి స్వాతంత్ర్య సమరయోధుడు దేశంలో బాపూజీ అని గౌరవం దక్కిన రెండో వ్యక్తి. దేశ సేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి సందర్భంగా గొల్లపల్లి పట్టణ పద్మశాలి సంఘం భవనంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన అధ్యక్షులు అంకం భూమయ్య అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది. 1969లో తొలి దశ పోరాటంలో కీలక పాత్ర పోషించి,మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం,ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ.దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన వేల ఆ స్వప్నాన్ని మాత్రం ఆయన చూడలేక పోయారు. ఉద్యమాలతో పాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం తపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంకం భూమయ్య సహాయ కార్యదర్శి చౌటపల్లి రఘునందం, కోశాధికారి అంకం లక్ష్మీనారాయణ, కొక్కుల భూమయ్య, చౌటపల్లి తిరుపతి,అందే లక్ష్మణ్ గూడూరి రాజయ్య, అందే శ్రీనివాస్, అంకం అంజయ్య, సామల వీరస్వామి, గుండేటి సత్యనారాయణ, పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న నందారం నరసింహ గౌడ్



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాలను దర్శించి, అన్నప్రసాద కార్యక్రమాలను ప్రారంభించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం జ్ఞానేశ్వర్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన దావ వసంత

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 27

కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ నివాసంలో వారి చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు పలు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. కేసీఆర్ సారథ్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం జల దృశ్యంలో పురుడు పోసుకుంది.మలిదశ ఉద్యమానికి వారు అందించిన సేవలు మరువలేనివి.రాష్ట్ర సాధన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి హార్టికల్చరల్



యూనివర్సిటీకి కొండ లక్మన్ బాపూజీ పేరు పెట్టుకుని వారిని గౌరవించింది.అణగారిన వర్గాలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వెన్నెముకల పని చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. కొండ లక్ష్మణ్ స్ఫూర్తితో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని 10సంవత్సరాలు వారి ఆశయ సాధనకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ వైపు కేసీఆర్ నడిపించారు అని అన్నారు. చేనేత సహకార ఉద్యమం చేసినా కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి తో కేసీఆర్ సారధ్యంలో చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని బతుకమ్మ చీరల కార్యక్రమం నిర్వహించి చేనేత కార్మికుల ఆత్మ హత్యలు నివారించిన ఘనత కేసీఆర్ ది.కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాల పై జిఎస్టి పెంచి చేనేత కార్మికులు, సామాన్య ప్రజల నడ్డి విరిచిందని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరంలో కూడా బతుకమ్మ చీరలు పంపిణీ చేయలేదు.ఈ సంవత్సరం కూడా చేనేత కార్మికులు అందించడం లేదని వారి మీద నిందలు వేయడం వారి పాలనకు నిదర్శనం అని అన్నారు. మళ్లీ తెలంగాణ కు కెసిఆర్ ముఖ్యమంత్రి అయితేనే కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు, కలలు నెరవేరుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, బర్కం మల్లేష్, తెలు రాజు, నాయకులు వెంకటేశ్వర్ రావు, నీలి ప్రతాప్, సన్నిత్ రావు, ఎండి చాంద్, తదితరులు ఉన్నారు.

# విజయవంతంగా ముగిసిన ప్రిన్సిపాల్స్ కొలోక్వియం 2025

**– పాల్గొన్న ప్రధానోపాధ్యాయులందరికీ జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు బహుకరణ**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ పాఠశాల ప్రిన్సిపాల్స్ శిఖరాగ్ర సదస్సు (ప్రిన్సిపాల్స్ కొలోక్వియం – 2025) శనివారం విజయవంతంగా ముగిసింది. పాఠశాల విద్య భవిష్యత్తు దిశపై మేధో మధనానికి వేదికగా నిలిచిన ఈ సంగోష్ఠిని ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ (పీఎస్‌పీఏ) సహకారంతో గీతం విశ్వవిద్యాలయం నిర్వహించింది. దేశవ్యాప్తంగా సీబీఎస్ఈ, ఐబీ, జాతీయ పాఠశాలలకు చెందిన 150 మంది ప్రిన్సిపాల్స్ ఇందులో పాల్గొన్నారు. రెండవ రోజు ప్రారంభంలో డాక్టర్ బి.ఎస్.ఎన్. మూర్తి తొలి రోజు కార్యకలాపాల సారాంశాన్ని వివరించారు. అనంతరం విధాన ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి, సమ్మిళిత విద్య, పరిశ్రమ– విద్యా సహకారం, వ్యవస్థాపకత, శ్రేయస్సు, స్థిరత్వం వంటి అంశాలపై లోతైన చర్చలు జరిగాయి. మగధ చక్రవర్తి చంద్రగుప్త మౌర్య ఉదంతాన్ని ఉదహరిస్తూ, ఉపాధ్యాయుల పరివర్తన శక్తిని ప్రముఖ విద్యావేత్త అశోక్ పాండే కొని





యాడారు. విద్యార్థులలోని దైవిక సామర్థ్యాన్ని వెలికితీయాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి అవసరాన్ని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సీఈఓ శ్రీకాంత్ సిన్హా స్పష్టంచేశారు. విద్యార్థుల ఆసక్తులు–సహజ బలాలు–పరిశ్రమ ధోరణులను సమన్వయం చేయడం కీలకమని ఆయన పేర్కొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ శిక్షకుడు అరవింద్ రాఘవేంద్రన్ విద్యా నిపుణులు విశ్వాసం, నిబద్ధత, కరుణ, మర్యాద, సృజనాత్మకతలతో పాటు ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఉండాలని సూచించారు. సరైన సమయంలో సరైన ఆలోచన కలిగి ఉండటం అవసరమని పేర్కొన్నారు. భారత్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సీఈఓ రాఘవ కృష్ణ, ఫార్మా నిపుణుడు ఎస్.ఆర్. పార్థసారథి, యునిసెఫ్ విద్యా నిపుణుడు శేషగిరిరావు, టి–హబ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఇంగ్లాండ్ సెయింట్ మైఖేల్ అబ్బే స్కూల్ ప్రిన్సిపాల్ రాబ్ ఫోర్డ్, WWF రాష్ట్ర డైరెక్టర్ ఫరీదా తంపాల్ తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా ప్రసంగించారు. 'పాఠశాల నుంచి శ్రామికశక్తి వరకు: సంస్థలు, విద్యావేత్తల నుంచి ఏమి ఆశిస్తారు' అనే అంశంపై ప్రత్యేక ప్యానెల్ చర్చ జరిగింది. అపర్ణ (మోనింట్రా హెల్త్ కేర్), అమిత్ ఖాన్ (అభయ స్కూల్), పవన్ దేశ్ ముఖ్ (శిక్షార్థ ట్రస్టు), సినీ దర్శకుడు నంద కిశోర్ పాల్గొనగా, టీసీఎస్ హైదరాబాద్ ఆర్ఎంజీ అధినేత అన్షికా సింగ్ దీనిని సమన్వయం చేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిన సందర్భంగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయులందరికీ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు బహుకరించారు.

## నాదా బ్రహ్మోత్సవం, నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

హైదరాబాద్ శిల్పారామం సమీపంలోని అన్నమాచార్య భావన వాహిని ప్రాంగణంలో శోభా రాజు గారి ఆహ్వానం మేరకు నిర్వహించిన నాదా బ్రహ్మోత్సవంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. తెలుగు సాంస్కృతిక వారసత్వానికి,సంగీత సంపదకు ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలను మరింతగా ప్రోత్సహించాలని ఆమె అభిప్రాయపడ్డారు. తరువాత భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో జరిగిన దేవి



నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులు, మహిళలు, యువత, వాలంటీర్లు భారీగా హాజరై భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను వైభవంగా కొనసాగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాలు శక్తి, భక్తి, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకలు. సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయి అని తెలిపారు. అలాగే ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించిన నిర్వాహక కమిటీ సభ్యులను అభినందిస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని సానుకూలత, ఐక్యతను పెంపొందించాలన్నారు.

# చిట్కుల్‌లో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో వరద ముంపుకు గురవుతున్న కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ హామీ ఇచ్చారు. శనివారం ఆయన ముంపు ప్రభావిత కాలనీలను పర్యటించి స్థానికులను కలిశారు. ఈ సందర్భంగా ప్రజలు గత మూడేళ్లుగా వర్షాకాలం రాగానే ఎదుర్కొంటున్న ముంపు సమస్యలను వివరించారు. వాసులు వరద భయంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసుల సమస్యలు విన్న నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, ముంపు సమస్య పరిష్కారానికి ఇప్పటికే కాలువ



పనుల అంచనాలు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవు తాయని చెప్పారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కూడా సమస్య పరిష్కారం కోసం హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. ప్రజాసమస్యల పరిష్కారం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తాను ఎమ్మెల్యేతో కలిసి ముంపు సమస్య శాశ్వత పరిష్కారం అయ్యేలా



కృషి చేస్తానని నీలం మధు ముదిరాజ్ భరోసా ఇచ్చారు. అభివృద్ధి పనులలో మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో తన పూర్తి సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు,కాలనీవాసులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ బాపూజీ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27 దండేపల్లి

తెలంగాణ జాతిపిత, స్వాతంత్ర సమరయోధుడు, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త బలహీన వర్గాలు స్ఫూర్తిదాత శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ బాపూజీ 110 వ జయంతి పురస్కరించుకోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి సంఘ నాయకుల శనివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంఘ నాయకులు ఘనంగా నివాళుర్పించారు. సంఘం నాయకు లు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం. నిజాం నిరంకుశ వ్యతిరేఖ ఉద్యమం



ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన దేశ సేవకుడు ఆచార్య కొండ లక్షణ బాపూజీ అన్ని, ఆయన ఆశయసాధన కోసం మనమందరం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడు కలను అధికారంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దండేపల్లి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శంకర్, నాయకులు దేవయ్య, లక్ష్మణ్, శంకరయ్య, శ్రీనివాస్, రాజ్కుమార్, వెంకటపతి, తిరుపతి, శ్రీని వాస్. రామస్వామి, నబయ్య, దేవేందర్, సత్తయ్య, శ్రీనివాస్. శంకరవ్వ, చిలుకయ్య, లక్ష్మణ్, మంగ, రత్నమాల, ఉమదేవి, తదితరులు పాల్గొన్నారు,.

# దేవీ నవరాత్రులు కులమతాలకు అతీతం

**– జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు**

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 27, తెలంగాణ పత్రిక:**

దేవీ నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకు అతీతమని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో అవోప ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల లో భాగంగా తంబోలా ఆటకు ముఖ్య అతిథిగా వ్యవహరించిన ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా లక్షెట్టిపేటలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, ఇట్టి ఉత్సవాలలో కులమతాలకతీతంగా అందరూ పాల్గొనాలని ఆయన



పిలుపునిచ్చారు అంతేకాకుండా దేవీ నవరాత్రులు ప్రకృతిని పూజించే విధానంగా చూడాలని, నవ రాత్రులలో బతుకమ్మ ఆట ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలను దేవుడిగా కొలవడం ప్రత్యేక మన్నారు. ఈ సందర్భంగా యూనిట్ అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ఏడు దేవీ మంట పాలు ఏర్పాటు చేయడం శుభసూచక మన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షుడు మైలారపు సుధాకర్ జిల్లా ఆ ఉప కార్యదర్శి శ్రీనివాస్ ఆర్థిక కార్యదర్శి అక్కెనపల్లి రవీందర్ గౌరవ అధ్యక్షుడు పాలకుర్తి సుదర్శన్ సభ్యులు నరేందుల భీమన్న కొత్త అనిల్ నరేందుల రమేష్ మాదంశెట్టి సతీష్ నల్మాస్ ధనలక్ష్మి సాయిని కవిత పల్లెర్ల శైలజ సౌజన్య మరియు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సంగెం మండల కేంద్రంలో ఘనంగా కీ.శే. ఆచార్యా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**– కందగట్ల నరహరి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి.**

**వరంగల్ జిల్లా సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక**

సంగెం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ప్రముఖ స్వతంత్ర సమరయోధులు తెలంగాణ గాంధీ కీ"శేషు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల పువ్వులువేసి ఘనంగా జయంతి వేడుకలు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించటము జరిగింది, ఈ సందర్భంగా తెలంగాణరాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ ప్రముఖ స్వాతం త్ర్య సమర యోధుడు, తెలంగాణ తోలితరం ఉద్యమకారుడు, మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీపడకుండా పోరాటయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అదిలాబాద్ జిల్లా వాంకాడి గ్రామం లో 1915 సెప్టెంబర్ 27వ తారీకు జన్మించాడు'అని అన్నాడు 'అతనుహైదరాబాదు నడి ఒడ్డున జలదృశ్యం లోని తన సొంత భూమిని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనె ఆశయంగా పోరాటంలో ప్రజలందరి నిలువ నీడ కోసం తృణప్రాయంగా ఇచ్చిన తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు, మూడు తరాల ఉద్యమ నాయకుడు, తెలంగాణే శ్వసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం



చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి, 90 ఏళ్ళ వయసులో జంతర్ మాతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ"అని అన్నారు,మనందరం పోరాడి తరువత ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ గాంధీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మనమిచ్చే ఘన నివాళులు అని అన్నారు,ఈ కార్యక్రమంలో సంగెం పద్మశాలి సంఘం అధ్యక్షులు బిట్ల సత్యనారాయణ, సంగం ఎక్స్ ఎంపిటిసి మెట్టుపల్లి మల్లయ్య' మాజీ సర్పంచులు గుండేటి ఎల్లయ్య' గుండేటి బాబు ఆగపాటి రాజు' మునుకుంట్ల మోహన్ 'పులి సాంబయ్య' గావిచర్ల



అధ్యక్షులు అనుమాండ్ల రమేష్ 'కొంటం వేణు "నార్లవాయి పద్మశాలి సంఘం అధ్యక్షులు బూర ప్రకాష్'కుంట పెల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిందం వీరస్వామి 'ఆశాల పెల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు కోంతం దశరథం' ఉపాధ్యక్షులు ఇప్ప కాయల రమేష్ బాబు'ప్రధాన కార్యదర్శి ఇప్ప కాయల మనోహర్, కమిటీసభ్యులు బిట్ల రామకృష్ణ'కందకట్ల వెంకటేశ్వర్లు కందకట్ల సంపత్,ఇప్ప కాయల విజయ్ ప్రకాష్అవధూత వెంకటేశ్వర్లుపేరాల లక్ష్మీ నరసయ్య, బిట్ల లక్ష్మణ్ బిట్ల శ్రీనుబిట్ల వేణు నల్లరాజు, పులిపాటి లింగమూర్తి మధు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**– స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 27 :-**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని దన్నూర్ బి శనివారం రోజునా గ్రామంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం



ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నడవాలని ఆయనలో ఉన్న ఉద్యమ స్ఫూర్తిని అందరం తీసుకోవాలని అన్నారు.



ఆయన సేవలు ఎప్పటికీ మరువ లేమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన ధర్నా చౌక్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)**

ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నా చౌక్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ చేపట్టిన ఆమరణ నిరహార దీక్షకు జిల్లా నలుమూలల నుంచి వందలాదిగా తరలి వచ్చినటువంటి బీసీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలతో బీసీ నినాదాలతో దీక్ష స్థలమంతా దద్దరిల్లిపోయింది. ఈ దీక్షకు సంఘీభావంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలాదేవి, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, టిఆర్ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, సీనియర్ బీసీ నాయకులు బొమ్మ రాజేశ్వరరావు, ఉద్యమకారుల పురం చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, సీనియర్ గౌడ సంఘం నాయకులు, భోజన నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, మహాత్మ పూలే సంఘం కన్వీనర్ పెళ్లూరి విజయ్ కుమార్, సిపిఐ పార్టీ నుంచి తాటి వెంకటేశ్వర్లు, బీసీ జేఏసీ చిట్టోజు రమేష్, వేదస అధ్యక్షుడు పుల్లయ్య, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు, వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది ఆరంభం మాత్రమేనని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న బిజెపి రెండు కూడా ద్వంద్వవైఖరి అవలంబించి బీసీల విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అలా చేస్తే బీసీ సమాజం ముందు ద్రోహులు నిలబడతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీల పండుగ పట్ల చిత్తశుద్ధి ఉందని అన్నారు.జిల్లా అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి చివరకు చివరి వరకు కట్టుబడి ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ శ్రీనివాస్ చేస్తున్న దీక్ష బీసీల బిడ్డల భవిష్యత్తు కోసం అని చెప్పేసి అన్నారు. జిల్లా




అధ్యక్షులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అమలాపురం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడేపల్లి కృష్ణమాచారి , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ, ఉపాధ్యక్షు లు మల్లెల శ్రీనివాసు, నగర అధ్యక్షులు గద్దె వెంకట రామయ్య, యువజన భాగ్య అధ్యక్షులు కూరపాటి సతీష్, మహిళా విభాగం టౌన్ అధ్యక్షులు గాజులు శ్రీదేవి, అమృతం, మల్లికార్జున్, సత్తుపల్లి నియోజక వర్గ అధ్యక్షులు, ప్రసాద్ గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు రామకృష్ణ,రేపాకుల రామకృష్ణ, ఆలకుంట నరసరావు, రామనాథం శ్రీరామ్, యాదవ్, బొడ్డు కృష్ణ వెంకటాచారి,బాలకృష్ణ, సంపసాల వెంకటకృష్ణ, వైరా నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు కృష్ణ ప్రధాన కార్యదర్శి యుగంధర్, పాలేరు నియోజవర్గ అధ్యక్షుడు శీలం రామకృష్ణ, పెనుబల్లి మండల అధ్యక్షుడు ఈ కరి కమలాకర్, కోట సత్యనారాయణ మల్లెల నరసింహారావు, పెద్ద ఎత్తున యువత కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)**

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాట ఉద్యమ యోధుడు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి శ్రీ.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో శనివారం స్థానిక నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినూపాల ప్రకాష్ రావు,ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య సింగిల్ విండో చైర్మన్ సిరిగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్,పన్నాల రాములు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లుకాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చేనేత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన యువ నాయకులు మ్యాకల సాగర్ రెడ్డి.

**– జర్నలిస్టులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ..**



**వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 27( తెలంగాణ పత్రిక)..**

వీణవంక మండలంలో జర్నలిజం విలువలను మరింత బలోపేతం చేసే దిశగా, టి యు డబ్ల్యూ జే( ఐజేయు ) ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మాన కార్యక్రమం వీణవంకలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో శు భాకాంక్షలు తెలియజేసారు. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి జగన్నాదుల సతీష్, ప్రధాన కార్యదర్శిగా పూలాల శంకర్ తో పాటు ఇతర నూతన కార్యవర్గ సభ్యులకు, ఈ వేడుకలో అభినందనలుఅందుకున్నారు .ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా హాజరైన వీణవంక యువ నాయకుడు మ్యాకల సాగర్ రెడ్డి, స్వయంగా నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సమాజ సమస్యల పై నిబద్ధతతో గళం విప్పే, నిజాయితీతో నడిపే ప్రతి పాత్రికేయుడికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటానని,ప్రజల సమస్యల మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల ధైర్యం ప్రశంసనీయం,"అని ఆయన ఉద్ఘాటించారు.నూతన కార్యవర్గం పారదర్శకంగా, మండల అభివృద్ధికి తోడ్పడేలా పనిచేయాలని సాగర్ రెడ్డి ఆకాంక్షించారు.

## సుఖాల రాములు మృత దేహానికి సూరంపల్లి నివాళులు

**సెప్టెంబర్ 27 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)**

కొనిజర్ల మండల కేంద్రంలోని బిసి కాలనీలో సుఖాల రాములు అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది వారి మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కొనిజర్ల మాజీ



సర్పంచ్ ఎల్ డి ఎం కన్వీనర్ సూరంపల్లి రామారావు, ఈ కార్యక్రమంలో వైరా మాజీ మార్కెట్ డైరెక్టర్ కొనకంచి మోష, గంధం నాగయామల శ్రీకాంత్ తదితరులు నివాళులర్పించడం జరిగింది.

## సంఘ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు

**సత్తుపల్లి, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)**

భారతీయ యువ సేవా సంఘ్ (బివైఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతాలతో పని చేసే సంస్థ) జాతీయ యువ మోర్చా అధ్యక్షుడు మద్దిశెట్టి సామేలు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 ఏళ్ల శతాబ్ది ఉత్సవాల



సందర్భంగా సంఘ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1925లో స్థాపించబడిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దేశ భక్తి, సాంస్కృతిక విలువలు, సామాజిక సమైక్యత, సేవా భావనకు ప్రతీకగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. వందేళ్ల ఈ అద్భుత ప్రయాణంలో లక్షలాది స్వయంసేవకులు దేశమంతటా సమాజ నిర్మాణం, సేవా కార్యక్రమాలు, విద్యా వికాసం, గ్రామాభివృద్ధి మరియు జాతీయ ఐక్యతకు అహర్నిశలు శ్రమించారని ఆయన అన్నారు. ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాలు భారతీయ సంస్కృతికి గొప్ప గౌరవం తెస్తాయని, దేశ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని మద్దిశెట్టి సామేలు అభిప్రాయపడ్డారు. అలాగే రాబోయే కాలంలో కూడా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జాతి సేవలో ముందుండాలని ఆకాంక్షించారు.

## హరిహర క్షేత్రం నర్సింగాపూర్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం




వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 27 ( తెలంగాణ పత్రిక)

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో హరిహర క్షేత్రం నర్సింగాపూర్ పోషక సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో శరత్ మాక్సి విజన్ కంటి ఆసుపత్రి సహకారంతో శనివారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఉచిత కంటి శిబిరంలో 200 మంది రోగులు పాల్గొనగా, గ్రామ ప్రజలందరికీ ట్రస్ట్ తరపున ధన్యవాదములు తెలియజేశారు.

## వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్27(తెలంగాణ పత్రిక)

వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలను రైతులు తప్పకుండా పాటించాలని జన్నారం మండలంలోని పొన్కల్ క్లస్టర్ ఏఈఓ త్రిసంధ్య అన్నారు. శనివారం పొన్కల్ గ్రామ శివారులో రైతులు వేసిన వరి పంటను ఆమె పరిశీలించారు. రైతులకు ఇటీవల 'నాణ్యమైన విత్తనం ప్రతి రైతుకు' అనే పథకంలో భాగంగా వరి విత్తనాలు అందజేశామన్నారు. ఆ విత్తనాలతో వేసిన వరి పంట ఎదుగుదశలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 27

జగిత్యాల్ రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జగిత్యాల జిల్లాలో మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొని లబ్ధి దారులు మారంపల్లి లక్ష్మీ నర్సు ప్రభాకర్, గుగ్గిళ్ళ మౌనికలకు శుభాకాంక్షలు తెలిపి,ఇంటి ఆడబిడ్డలకు చీర కట్నంగా అందజేశారు జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అంతకుముందు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామ మహిళలు బోనాల తో, బతుకమ్మలతో డప్పు చప్పుళ్ళతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, హౌసింగ్ పీడీ ప్రసాద్,ఎమ్మార్వో వరంధన్, డిఇ భాస్కర్,సిఐ సుధాకర్,కార్యదర్శి మహేష్,మాజీ సర్పంచ్ రజిత శేఖర్ ఉప సర్పంచ్ కత్తి నర్సయ్య గ్రామ,మండల నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక లో శరవేగంగా సద్దుల బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు...

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 27( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామా లలో సర్పంచుల పాలన లేక స్తంభించిన బతుకమ్మ ఉత్సవాలను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు, గ్రామాల లో కార్యదర్శులు ఖర్చులు భరిస్తూ, తెలంగాణ పల్లెలలో బతుకమ్మ సంబరాలు ఏర్పాట్లను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. వీణవంక మండల కేంద్రంలో జరగనున్న సద్దుల బతుకమ్మ సంబరాల ఉత్సవాలకు గ్రామ కార్యదర్శి యశోద ఆధ్వర్యంలో శనివారం సమ్మక్క గద్దెల వద్ద ఫ్రంట్ బ్లేడ్ బండి సహాయంతో, పారిశుద్ధ కార్మికుల సహాయంతో గడ్డిని చదును చేసి,గ్రామ పురవీధుల గుండా విద్యుత్ లైట్లు అమర్చి, సాయంత్రం వేళ రంగురంగుల లైట్లు విరజిమ్మెల లైట్లను రోడ్డుకిరువైపులా అమర్చారు. బతుకమ్మ ఏర్పాట్లను గమనిస్తూ, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, వీణవంక గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# దసరా ఉత్సవాలు ఆరవ రోజు లలితా త్రిపుర సుందరిగా దుర్గమ్మ

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, తుడుం జితేందర్, సెప్టెంబర్ 27:

జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆరవ రోజుకు దసరా ఉత్సవాలు చేరు కున్నాయి. ఈరోజు దుర్గమ్మ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. దుర్గమ్మను దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. జై దుర్గా జై జై దుర్గ అన్న నామస్మరణతో కవ్వాల్ గ్రామంలో మారుమోగుతోంది. దసరా వేడుకల్లో అమ్మవారు 6వ రోజున శ్రీలలితా త్రిపురసందరీదేవి రూపంలో



భక్తులకు దర్శనమిస్తారు. శ్రీచక్ర అధిష్టాన దేవతగా పంచదశాక్షరీ మంత్రాధిదేవతగా కొలిచే భక్తులకు అమ్మవారు వరప్రదాయినిగా నిలుస్తారు. చిన్నారుల తో భరతనాట్యం నృత్య ప్రదర్శన చేయిం చడం



జరిగింది. ఈ కార్యక్రమానికి భవాని దీక్ష భక్తులు C S Y దుర్గ భవాని టీం యువకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు నృత్యం చేసిన చిన్నారులకు కమిటీ వారిచే సత్కారం చేయడం జరిగింది.

# దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు భక్తులందరికీ ఉండాలి

**– మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గాయత్రి దుర్గాదేవి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. మంత్రి మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఇబ్బంది లేకుండా దసరా ఉత్సవాలను నిర్వహిస్తూన్న కార్యవర్గ సభ్యులను కొని యాడారు.అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా



ఉందని తెలిపారు. భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా" అని పేర్కొన్నారు.అనంతరం కార్యవర్గ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్



అల్లే గంగసాగర్, దాసరి లావణ్య ప్రవీణ్, వీరబత్తిని శ్రీనివాస్, పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు, పోప సభ్యులు, నాయకులు, మహిళలు, తదితరులు, ఉన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో మహిళలకు పెద్దపీట బీసీలకు రిజర్వేషన్లు ఖరారు

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక)

తెలంగాణలో ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికలకు ముందడుగు పడింది.. నిజామాబాద్ జిల్లాలో సైతం ముందుగా జిల్లా పరిషత్ మండల పరిషత్ లకు చెందిన రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.. దీంతో ఒక్కసారిగా ఆశావహులు పోటీ దారుల్లో టెన్షన్ తగ్గింది. ఇన్నాళ్ళు బిగపట్టుకొని రిజర్వేషన్ల కోసం వేయి కళ్ళతో ఎదురు చూశారు.. కొన్ని చోట్ల పోటీ దారుల్లో తమకు రిజర్వేషన్ కలిసి రాకపోవడం నిరాశ పరిచింది. కానీ మెజారిటీ చోట్ల అనుకున్న విధంగానే రిజర్వేషన్లు ఊహించిన విధంగానే వచ్చాయి.. నిజామాబాద్ జిల్లాలో 31 మండలాలు ఉన్నాయి..

ZPTC-MPP ELECTION RESERVATION - 2025

| # | ASSEMBLY | MANDAL | ZPTC | MPP |
|---|---|---|---|---|
| 1 | ARMOOR | ARMOOR RURAL | GEN-W | GEN-W |
| 2 | | MAKLOOR | BC-W | BC-W |
| 3 | | NANDHIPET | BC | BC-W |
| 4 | | ALOOR | SC-W | SC |
| 5 | | DONKESHWAR | SC-W | SC-W |
| 6 | BALKONDA | BALKONDA | GEN | GEN-W |
| 7 | | BHEEMGAL RURAL | GEN-W | BC-W |
| 8 | | KAMMARPALLY | GEN | GEN |
| 9 | | VAILPUR | BC | BC |
| 10 | | MORTHAD | BC-W | BC-W |
| 11 | | MENDORA | BC-W | BC |
| 12 | | MUPKAL | SC | SC |
| 13 | | ERGATLA | BC-W | BC-W |
| 14 | BODHAN | BODHAN RURAL | SC | SC |
| 15 | | RENJAL | GEN | GEN |
| 16 | | NAVIPET | BC | GEN-W |
| 17 | | YEDAPALLY | GEN-W | GEN-W |
| 18 | | SALOORA | SC | SC-W |
| 19 | NIZAMABAD RURAL | NIZAMABAD RURAL | GEN | ST |
| 20 | | MOPAL | BC | GEN |
| 21 | | DICHPALLY | BC | BC |
| 22 | | DHARPALLY | ST-W | ST |
| 23 | | SIRIKONDA | GEN | GEN |
| 24 | | JAKRANPALLY | BC | BC |
| 25 | | INDALWAI | ST | BC-W |
| 26 | BANSWADA | VARNI | ST | ST-W |
| 27 | | MOSRA | BC-W | BC |
| 28 | | CHANDUR | GEN-W | GEN-W |
| 29 | | KOTAGIRI | BC-W | BC |
| 30 | | RUDRUR | GEN-W | GEN |
| 31 | | POTHANGAL | BC | BC |

ఇందులో జిల్లా పరిషత్ జడ్పీటీసీ, మండల పరిషత్ ఎంపీపీలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారయ్యాయి. స్థానిక సంస్థలు జడ్పిటిసి, ఎంపీపీ షెడ్యూల్ నేపథ్యంలో రిజర్వేషన్ల జాబితా వెలువరించారు.. నిజామాబాద్ జిల్లాలో 31 జడ్పీటీసీ స్థానాలలో బీసీలకు 13, జనరల్ 10, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3 స్థానాలు కేటాయించారు. మండల పరిషత్ స్థానాలు కూడా బీసీలకు 13, జనరల్ 9, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3 స్థానాలు కేటాయించారు. జడ్పిటీసీ, ఎంపిపీ స్థానాలలో మహిళలకు సగం స్థానాలు 14 కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, బిసీ, జనరల్ స్థానాలలో మహిళలకు అత్యధిక స్థానాలు దక్కించుకున్నట్లైంది.

# ప్రణాళికాబద్ధంగా పటాన్చెరు డివిజన్ అభివృద్ధి

**– పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**– మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

ప్రభుత్వ సహకారం ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, సీతారామపురం



కాలనీ, శాంతినగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ కాలనీలలో మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బీటి రోడ్డు, వరద నీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కొప్పుల రమేష్ నియమాకం

**– ప్రకటన విడుదల చేసిన టీజేఎంయు రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్.**

కొత్తగూడెం ఆర్సి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్,ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కొప్పుల రమేష్ నియమించిన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సతీష్ టీజెఎంయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ, ప్రభాకర్, ఆదేశాలతో టీజేఎంయు స్టేట్ జాయింట్ సెక్రెటరీ చలగుండ్ల సతీష్ , ఒక ప్రకటన విడుదల చేశారు, నా మీద నమ్మకంతో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్‌కి,స్టేట్ జాయింట్ సెక్రెటరీ చల గుండ్ల సతీష్, స్టేట్ ఈసీ మెంబర్ శ్యామల ప్రవీణ్ కి, ధన్యవాదాలు తెలియజేస్తూ, ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా నాకు అవకాశం కల్పించినందుకు, రాష్ట్ర నాయకత్వానికి నేను రుణపడి ఉంటాను అని,రాష్ట్ర నాయకత్వం ఏ పిలుపునిచ్చిన, వారి పిలుపు మేరకు పనిచేస్తానని, ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టుకి ఏ సమస్య వచ్చినా,నేను ముందుండి వారి సమస్యలు సాధనకై పనిచేస్తానని, ఇకనుంచి జిల్లాలో, మండల అధ్యక్షులు, మండల కార్యదర్శి, చేర్పించి యూనియన్ బలోపే దానికి కృషి చేస్తానని, నా వంతు బాధ్యతగా, రాష్ట్ర నాయకత్వం ఆదేశానుసారం పనిచేస్తానని, జర్నలిస్టుల సమస్యలపై, నిత్యం పనిచేస్తానని, వారి సమస్యల సాధనకై, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డులు, బస్సు పాసులు, మారుమూల ప్రాంత జర్నలిస్టులు రెండు జిల్లాలలో ఏ సమస్యలు



ఉన్నాగాని, నా దృష్టికి తీసుకు వచ్చిన యెడల, నేను ముందుండే వాళ్ళ సమస్యల సాధనకై పని చేస్తానని, నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని, ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను.

## టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ నేమూరికి శుభాకాంక్షలు తెలిపిన ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శనివారం ఆయనను కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శంకర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు మండలి దయాకర్, మోకా నాని, కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, నాగేంద్ర, కాకుమాను లక్ష్మణరావు, గద్దం కిషోర్ నాగరాజు, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల అభివృద్ధి రైతుల క్షేమమే కోత్తపల్లి సహకార సంఘ లక్ష్యం

**- చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి**

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27 కోటగిరి.

కోటగిరి మండలంలోని కోత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 70వ. మహాజనసభను సంఘ చైర్మన్ డాక్టర్ వేణిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ మహాజన సభ సమావేశంలో ఇంచార్జ్ సీఈఓ కమలేష్ ఒకటవ తేది ఏప్రిల్ నెల 2025 సంవత్సరము నుండి 25వ తేది సెప్టెంబర్ నెల 2025 సంవత్సరం వరకు జమ ఖర్చులను చదివి వినిపించారు. ఈ సమావేశంలో సహకార సంఘ చైర్మన్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి రైతుల క్షేమమే కొత్తపల్లి సహకార సంఘ లక్ష్యమని పేర్కొన్నారు. పండించిన ధాన్యాన్ని అమ్మిన వెంటనే డబ్బులు వచ్చినప్పుడే రైతులు ఆనందంగా ఉంటారన్నారు. రైతులకు డబ్బులు రావడంలో బాన్స్వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషి మరువలేమని అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి రైతుల పక్షపాతి రైతులు ధాన్యాన్ని అధికంగా పండించి పొలాలను కొనుగోలు చేయాలని బంగారాన్ని కొనుక్కోవాలని సమావేశాల్లో రైతులకు ఉద్దేశించి చెప్పడం జరుగుతుందని గుర్తు చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలోనే వరి పంటలను అత్యధికంగా పండిస్తూ రైతులు లాభాల బాటలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. సహకార సంఘ సిబ్బంది కృషితో సకాలంలో కాటలు చేసిన ధాన్యాన్ని



ఏఈవోలు అందుబాటులో ఉంటూ కౌలునామ పత్రాలు పంట పండించిన రైతు పత్రాలను ధ్రువీకరించి రైస్ మిల్లులకు పంపడంతో రైతుల ఖాతాలో ప్రభుత్వం తరపున డబ్బులు జమ కావడం పట్ల కొత్తపల్లి సహకార సంఘ పరిధిలోని రైతులు వర్షం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఏఈఓలు చేసిన కృషిని మహాజనసభలో వారిని అభినందించారు. త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. సంఘంలో 35,వేల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయన్నారు. కాంప్లెక్స్ ఎరువులు డిఏపి కొరత లేకుండా సంఘం తరపున రైతులకు సేవలు అందిస్తామని అన్నారు. ఎల్టి లోన్లు 1995 సంవత్సరములో సహకార సంఘంలో తీసుకున్న వారు ఇప్పటి వరకు కట్టలేదని సమావేశంలో తెలిపారు.లోను తీసుకున్న రైతులు సంఘానికి రుణము చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని రైతులకు కోరారు. సంఘం నుండి ఎల్టి రుణలను స్వల్పకాలిక రుణాలు పొందిన



రైతులు ఋణమును చెల్లించిన యెడల నోటీసులను జారీ చేయడం జరుగుతు ందన్నారు. పెట్రోల్ బంక్ మంజూరు కొరకు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసుకొని అనుమతులు తీసుకుంటామని సమావేశంలో తెలిపారు. రైస్ మిల్లును ప్రైవేట్ వ్యక్తులకు వేలంపాట వేసి లీజ్‌కు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో రైతులకు ఎరువుల కొరత కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది కొరతను లేకుండా, గోడౌన్ల నిర్మించడానికి అనుమతులను తీసుకొని సహకార సంఘ పరిధిలో లేని గ్రామాలలో గోడౌన్లను నిర్మించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ సభ్యులు పులిచెర్ల లక్ష్మారెడ్డి గుగులోత్ తుకారం నీరడి శంకర్ అధికారులు. ఏఈఓలు సతీష్ కుమార్ గౌస్, సుద్దులం మాజీ సర్పంచ్ గోపు సాయిలు రైతులు సుదర్శన్ మారుతి సైదయ్య పుండలిక్ శేఖర్ గంగారం శంకర్ బాలయ్య సహకార సంఘ పరిధిలోని గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు**

**- 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున నడకన, వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాల కు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు




జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు, వాగులు, వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని, సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించాలని, సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు, చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. జిల్లా పోలీస్ శాఖ తరపున 24x7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ తొలి స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, ( తెలంగాణ పత్రిక ):

తెలంగాణ తొలి స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొనియాడారు. దేశసేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణ అంగడి బజార్ లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని కొనియాడారు. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా







మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన వేళ ఆ స్వప్నాన్ని మాత్రం ఆయన చూడలేక పోయారని తెలిపారు. ఉద్యమాలతోపాటు ప్రజాప్రతి నిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం తపించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ అల్లే గంగసాగర్, దాసరి లావణ్య ప్రవీణ్, వీరబత్తిని శ్రీనివాస్, పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు, పోప సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజేఎంయు. అధ్యక్షులు కొప్పుల రమేష్‌ని ఘనంగా సన్మానించిన

**- తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ కొత్తగూడెం మండల అధ్యక్షుడు బానోత్, రామ్ నాయక్**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్,ఉమ్మడి ఖమ్మంజిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా, కొత్తగూడెం టిజెఎంయు మండల అధ్యక్షులు, బానోత్ రామ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, మాట్లాడుతూ,



తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కొప్పుల రమేష్‌ని నిర్మించి నందుకు, టీజేఎంయు రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ కి, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ బలోపేతం చేయటంలో ముందుండి నడిపిస్తానని. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర తనకి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

ముధోల్:27సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం, ఏరువాక కేంద్రం అధిపతి డాక్టర్ కార్తీక్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్‌లోని వ్యవసాయ పరిశోధన స్థానంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పదవులను సైతం లెక్కచేయని త్యాగధనుడు అన్నారు.బడుగు, బలహీన వర్గాల చైతన్యానికి ప్రతీక బాపూజీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఆకుల దినేష్, వ్యవసాయ పరిశోధన స్థాన సిబ్బంది తదితరులు ఉన్నారు



# ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ

**- ఆయన ఆశయాల సాధనకోసం కృషి చేయాలి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 27

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాద్ సంస్థాన ప్రజల కోసం నిజాంను ఎదిరించిన యోధుడు,తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన తెలంగాణ బాపూజీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆయన సేవలను స్మరిస్తూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాలను ప్రతిభావంతులైన చేనేత కళాకారులను ప్రోత్సహించేదుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,బి.రాజా గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్,జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్,ఏవో హకీమ్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలకు వింత రోగాలు

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, జితేందర్, సెప్టెంబర్ 27:



వీధి కుక్కలు వ్యాధుల బారిన పడుతున్నాయి. కుక్కల ఒంటిపై బొచ్చు ఊడి పోయి, చర్మ వ్యాధులు వస్తున్నాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు వీధి కుక్కల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంతం లో వ్యాధులకు గురైన వీధి కుక్కలు సంచారం ఎక్కువగా ఉంది. ఆ వ్యాధుల తీరుతెన్నులు తెలియని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కుక్కల నుంచి ఆ వ్యాధులు మనుషులకు సంక్రమిస్తాయన్న భయం పట్టణ ప్రజలను వెంటా డుతుంది. మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల సంచారాన్ని అడ్డు కోవాలని, వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరేట్ కు పలు ఫిర్యాదులతో వచ్చిన ప్రజలు స్థానికులు కోరుతున్నారు. కాగా, వీధి కుక్కలు వ్యాధుల భారిన పడడం, ఆ వ్యాధులు మనుషులకు సోకుతుందా అన్న అంశాలపై మంచిర్యాల పట్టణ పశు వైద్యాధికారి పలు సూచనలు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

**- బీసీలకు 42% రిజర్వేషన్లు హర్షణీయం**

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**

కామారెడ్డి, సెప్టెంబర్28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి జీవో జారీ చేయడం పట్ల కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ప్రజా పాలనకు నిదర్శనమన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బిసిల పట్ల వారిని రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చేయాలన్న సంకల్పం రిజర్వేషన్లతో నెరవేరనుందన్నారు. అగ్రవర్ణమైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం బిసి రిజర్వేషన్ల అమలు కోసం అహర్నిశలు కృషి చేసారన్నారు . లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అమలు చేసేందుకు కృషి చేసిందన్నారు రాజకీయ, సాంకేతిక, న్యాయ పరమైన, రాజ్యాంగ పరమైన అన్ని రకాల చర్యలు తీసుకొని ఇప్పుడు జీవో ఇచ్చిందన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పకడ్బందీగా కులగణన చేపట్టి బీసీ కమిషన్ వేసి అన్ని రకాలుగా సాంకేతికంగా సమాచారాన్ని సేకరించి రిజర్వేషన్ల అమలు చేసేందుకు జీవో ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు.బిసి సమాజం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి ఎంపీ కడియం కావ్య

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 27



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలకు వైద్య సేవలు అందించే దుకు ఉపయోగపడే విధంగా జిల్లాకు సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ మంజూరు అయ్యిందని కడియం కావ్య కలెక్టరేట్ సి జి హెచ్ ఎస్ వెల్నెస్ సెంటర్ కోసం ప్రభుత్వ భవనం కావాల్సి ఉందని త్వరలో బిల్డింగ్ ఇచ్చినట్లయితే ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయ న్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



ముధోల్:27సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని మార్కండేయ ఆలయంలో శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి ని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ముధోల్ పద్మశాలి సంఘ సభ్యులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధన కొరకు అహర్నిశలు కృషి చేశారన్నారు. తెలంగాణ కొరకు నిండు సభలో తనమంత్రి పదవిని త్యాగం చేసిన వీరుడు బాపూజీ అని ఉమ్మడి జిల్లా వాసి కావడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోతన్న, సభ్యులు గణేష్, పోతుల్ వార్ గంగాధర్, క్యాదరి నర్సయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి 10 లక్షల రూపాయల చెక్కు అందజేసిన దాసరి ఉష




పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్లో శనివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి ఉష పాల్గొని బాపూజీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి 10 లక్షల చెక్కును పద్మశాలి కుల నాయకులకు అందజేశారు. దాసరి పద్మ- హనుమయ్య పేర్ల మీదుగా ఈ విగ్రహం ఇస్తున్నట్లు దాసరి ఉష తెలియజేశారు.త్వరలోనే పెద్దపల్లి పట్టణంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఉష తెలిపారు. తెలంగాణ జాతిపితగా పేరుపొందిన కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదులుకున్న మహానుభావుడని దాసరి ఉష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల రామ్మూర్తి, బత్తుల రమేష్, ఆడెపు సుధాకర్, కోమటిపల్లి సదానందం, దాసరి రామస్వామి, మెరుగు లింగయ్య, బండారి రాయమల్లు పద్మశాలి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మట్టా దయానంద్

సత్తుపల్లి, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణ పరిధిలోని వెంగళరావు కాలనీలో ఉన్న శివాలయంలో సత్తుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను శనివారం, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, ఆశ ఫౌండేషన్ చైర్మన్, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మలిరెడ్డి మురళి రెడ్డి, సత్తుపల్లి పట్టణం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగుల్ మీరా, భాస్కర్, కాలనీ కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## గాయత్రి కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



సహకార్ నగర్ ప్రాంతంలోని గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మానసిక దివ్యాంగులైన చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఆటపాటలతో, నృత్యాలతో పాల్గొని బతుకమ్మ సంబరాలను మరింత రంగుల మేళవింపుగా మార్చారు. వారి చిరునవ్వులు, ఆనందకర కేరింతలు అక్కడి వాతావరణాన్ని పండుగలా అలరించాయి. ప్రమాదం లేకుండా, ప్రత్యేక శ్రద్ధతో పిల్లలకు పండుగ వాతావరణాన్ని ఆస్వాదించేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం పిల్లల కు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించి ఆనందం పంచుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసుదేవ్ , చెరుకూరు జనార్ధన్ , సంస్థ అధ్యక్షులు చట్టు నందిని లక్ష్మీనారాయణ, సైదులు, మంజుల, నాగయ్య , అత్తయ్య తదితరులు హాజరై పిల్లలను అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ఇలాంటి వేడుకలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, సమాజం వారిని మరింత అర్థం చేసుకుని ఆదరించాలని పిలుపునిచ్చారు.

# సుద్దులంలో గోదామ్ నిర్మించాలని వినతి పత్రం అందజేత

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘ పరిధిలో ఉన్న సుద్దులం గ్రామంలో ఎరువుల కొరకు గోదమ్ నిర్మించాలని సుద్దులం, సుద్దులం తాండా రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 79వ. మహాజన సభలో సహకార సంఘ చైర్మన్ డాక్టర్ వేణిగళ్ళ సునీల్ కుమార్ చౌదరికి సంఘ సభ్యుల సమక్షంలో వినతి పత్రం అందజేశారు.ఈ వినతి పత్రం సందర్భంగా సుద్దులం మాజీ సర్పంచ్ గోపు సాయిలు మాట్లాడుతూ కొత్తపల్లి సొసైటీ తరపున సుద్దులం, సుద్దులం తాండ రైతుల కొరకు



గోడం నిర్మాణం చేపట్టాలన్నారు. ఎరువులను అమ్ము టకు సొసైటీ తరపున సిబ్బందిని నియమించాలని కోరారు. సహకార సంఘం తరపున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొత్తపల్లి సహకార సంఘ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో రైతుల కొరకు ఎరువులను అమ్ముటకు గోదాములు ఉన్నాయన్నారు. సొసైటీ క్లస్టర్లో ఉన్న సుద్దులం గ్రామంలో లేదన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సొసైటీ సంఘ సభ్యుల మద్దతుతో గోడామ్ నిర్మించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపు సాయిలు గోవిందరావు సిద్ది సాయిలు గాయక్వాడ్ రాము తాండ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ కోడ్ బిల్లు నిరాకరణ పై వ్యతిరేక దినోత్సవం

వాంకిడి, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్లో సెప్టెంబర్ 27ను ప్రజాస్వామ్యం పై దాడిగా పేర్కొంటూ బౌద్ధ సంఘాలు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా బౌద్ధ మహా సభ అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ హిందూ కోడ్ బిల్లు నిరాకరణ డా.అంబేద్కర్ అవమానానికి కారణమైందన్నారు. భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, మహిళా స్వేచ్ఛ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక విప్లవాత్మక చట్టాలను ప్రవేశపెట్టారని అందులో ముఖ్యమైంది హిందూ కోడ్ బిల్లు ఒకటని,అంబేద్కర్ మహిళలకు సమాన వారసత్వ హక్కులు, విడాకులు, ఆస్తి పై హక్కులు ఇవ్వడానికి "హిందూ కోడ్ బిల్"ను పార్ల



మెంట్లో ప్రవేశపెట్టారని అన్నారు. మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలను కాంగ్రెస్ అడ్డుకుందని ఆరోపించారు. ఆయన చేసిన ప్రయత్నాలను కాంగ్రెస్ అడ్డుకుందని ఆరోపించారు. డా. అంబేద్కర్ ఓబిసిలకు రిజర్వేషన్ల కోసం కూడా కృషి చేశారని, కానీ అధికార కాంగ్రెస్ నాయకత్వం దీనిని కూడా అడ్డు కుందని కార్యక్రమం లో పాల్గొన వ్యాపార వేత్త కొండా లక్ష్మన్ బాపూజీ



సేవ సదన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ గాదె అవినాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మన్ బాపూజీ సేవ సదన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి అడవి దౌలత్, అంబేద్కర్, బౌద్ధ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రేలు, నాయకులు ఉప్రేరోషన్, దుర్గం మనోజ్, చునార్కర్ విఠల్, నాగసేన్ , ప్రతాప్ ,రమేష్ , జాడే పాండు, శ్రీధర్లు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి

- రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం నాయకులు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తిలో శ్రీ మార్కండేయ పట్టణ పద్మశాలి సంఘం మరియు బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆశ్చర్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాల్లో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి, పాలమూరు బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మేకల రాజేంద్ర మాట్లాడు తూ కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల నాయకుడు, స్వాతంత్ర పోరాటం తెలంగాణ తొలి దశ మలిదశ తెలంగాణ సాయుధ పోరాటం సహకార సంఘాల ఏర్పాటు అఖిలభారత పద్మశాలి



సంఘం ఏర్పాటు తెలంగాణ కోసం తన రాజకీయ భవిష్యత్తుని పణంగా పెట్టి 93 ఏళ్ల వయసులో జంతర్మంతర్ దగ్గర చలికాలంలో దీక్ష చేసిన ఘనుడు, తెలంగాణ జాతిపితగా ఆచార కొండ లక్ష్మీ బాపూజీ గారిని ప్రకటించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది, 25 మంది రక్త దానం చేశారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యడ్మ సత్యం



మాజీ సర్పంచ్ కుమార్ మాజీ అధ్యక్షులు బావండ్ల మధు, నాగుల వెంకటేశ్వర్లు నామని ముత్యాలు, గంజి ప్రసాద్, మాకం రమేష్, బావండ్ల శ్రీను, మస్న సత్యం, మేకల వెంకటేశం, మేకల శ్రీనివాస్, క్యామ మల్లేష్ , మధు, అమరేందర్, నరసింహ, మహేష్, హరీష్ బీసీ సబ్ ప్లాన్ నాయకులు గోపాల్, రమేష్ చారి, మురళి, నాయకులు శ్రీకాంత్, బాబీ, గంగాధర్ చారి, చంద్రకాంత్ మరియు పద్మశాలి సంఘం నాయకులు, యువకులు ఉన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల పై వివక్షతను వీడి బోనసు 15శాతం ఇవ్వాలి కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలి

- జిఎం ఆఫీసు వద్ద ఐఎఫ్టియు ధర్నాలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య

కొత్తగూడెం ఆర్ సి,సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

సింగరేణి యాజమాన్యం ఒకే కుటుంబం అంటూనే కాంట్రాక్టు కార్మికుల శ్రమను కాంట్రాక్టర్లకు దోచి పెడుతూ ఉందని వివక్షత తో పేద కాంట్రాక్టు కార్మికులకడు పులు కొడుతుందని అందుకు ఇటీవల ప్రకటించిన బోనసు నిదర్శనంగాఉందనిభారతకార్మిక సంఘాల సమాఖ్య( ఐఎఫ్టియు)రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతా రామయ్య అన్నారు.సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మి కులకు ప్రకటించిన బోనసు 500రూ.లు అంటే రోజుకు 1.30 పైసలని ఇది సింగరేణి లాభాలలో సమాన వాటా పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులను అవమాన పరచడమేనని అన్నారు. తక్షణమే యాజమా న్యం పునరాలోచన సింగరేణి సాధించిన 6930కోట్ల లాభాల నుండి 15% బోనసు కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) సింగరేణి ఓబి ఆపరేటర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) సింగరేణి సులాబ్ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు) మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా అనంతరంకు ఎస్ఓటుజిఎం కోటిరెడ్డి,కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు మోత్కూరు మల్లికార్జున్ అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఓపెన్ కాస్టు, అండర్ గ్రౌండ్ గనులతో పాటు బొగ్గు ఉత్పత్తి,ఉత్పత్తి యేతర ప్రక్రియలో సుమారు 35 వేలమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని పర్మనెంటు కార్మికులు చేసే అన్ని పనులలో ఉంటూ సంస్థ సాధించిన లాభాల్లో




కాంట్రాక్టు కార్మికుల శ్రమ కీలకంగా ఉందని కాంట్రాక్టు కార్మికులకు 500రూపాయలను బోనసుగా ఇస్తామని చేసిన ప్రకటన సంస్థలోని పనిచేసే అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికుల ను తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికు లకు 2013 నుంచి కోల్ ఇండి యా వేతనాలు(హై పవర్ వేత నాలు)చెల్లించాల్సి ఉంది. హెచ్చిసి వేతనాలు చెల్లించక పోవడం వల్ల కాంట్రాక్టు కార్మికులకు తీరని అన్యాయం జరుగుతోందని, సింగరేణి 28ఏండ్లుగా లాభాల బాటలో నడుస్తున్న ప్పటికీ. దీనికి కార్మికులు అధికంగా శ్రమ చేయడమేనని ఇందులో కాంట్రాక్టు కార్మికుల పాత్ర ఎంతో కీలకంగా ఉందని వారికి చట్టబద్ధమైన సౌకర్యాలు, హక్కులను అమలు చేయడం లేదన్నారు.కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి,సింగరేణిలో అన్ని విభాగా ల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 15% బోనస్ చెల్లించాలని ఇందుకు యాజమాన్యం పునరాలోచన చేయాలని చేయాల. కోల్ ఇండియాలో అమలుచేస్తున్న హై పవర్ కమిటీ వేతనాలను సింగరే ణిలో అన్నివిభాగాల కాంట్రా క్టు కార్మికులకు చెల్లించాలని, సులబ్ కార్మికులకు హెచ్పిసి, వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలను అమలు చేయించాలని,అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 26 రోజుల పని కల్పించాలని,కోల్ ట్రాన్స్పోర్ట్, ఓబి, సెక్యూరిటీ, కనియన్స్, ఔట్సోర్సింగ్ వాహనాలు, లోడింగ్ అన్లోడింగ్, బెల్ట్ క్లీనింగ్, నర్సరీ, గెస్టు హౌస్, సెల్ పీకింగ్, రైల్వే తదితర అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 26 రోజుల పని, సిఎంపీఫ్ , ఈఎస్ఐ, రక్షణ తదితర సమస్యలను పరిష్కరించాలని, బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొంటున్న కాంట్రాక్టు కార్మికులకు 11వ వేతన ఒప్పందం బేసిక్ ను అమలు చేయాలని,సింగరేణి అన్ని ఏరియా లలో ఖాళీగా ఉన్న కంపెనీ క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్య దర్శి ఎన్.సంజీవ్, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు శరత్, సులాబ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాజేశ్వరి, ఉలికి బాబా, వెంకన్న, లక్ష్మి, అవినాష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# లలితాదేవి అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 27:

దసరా నవరాత్రి ఉత్సవాలు పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అంబరాన్నంటాయి. శనివారం అమ్మ వారు లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం నుంచే పంచా మృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య దంపతులు పూజలో కూర్చుకున్నారు.మహిళలు, చిన్నారులు చిన్నమ్మ వారి వద్ కుంకుమార్చన, తదితర పూజలు చేశారు. సాయంత్రం మహిళలు లలితా పారాయణాన్ని పఠించి కుంకుమార్చన చేశారు. అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురుషులు, మహిళలు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళ హారతి నీరాజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నప్రసాదం, అల్పాహారం వితరణ చేశారు.



# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

**- ఘనంగా జయంతి వేడుకలు**

ఆత్మకూర్ సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక):

తెలంగాణ తొలితరం ఉద్యమకారులు మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ శనివారం మండలంలోని పెద్దాపురం లింగమడుగు పల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత ఆత్మకూరు మండల కేంద్రం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని పద్మ శాలి సంఘం నాయకులు నూతన విగ్రహాన్ని ఆవిష్క రించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమ వరకు పలు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం





జల దృశ్యంలో పురుడు పోసుకుందని, మలిదశ ఉద్యమానికి వారు అందించిన సేవలు మరువలేనివి. రాష్ట్ర సాధన తర్వాత తొలి తెలంగాణ ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి హార్టికల్చరల్ యూనివర్సిటీకి కొండ లక్మన్ బాపూజీ పేరు పెట్టుకుని వారిని గౌరవించిందిదని. అణగారిన వర్గాలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వెన్నెముకల పనిచేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షులు వెలిదె వెంకటేశ్వర్లు, మార్త రంజిత్ కుమార్, వేముల నవీన్, పాపని రవీందర్, వడ్డేపల్లి ప్రసాద్, కొంపెల్లి రవీందర్, వెంగళదాసు వెంకట నర్సు, చింతం నరేందర్, అలువాల రవి, మార్త కేదారి, వడ్డేపల్లి వేణుగోపాల్, చిమ్మని బిక్షపతి, ఆత్మకూరు మండల పద్మశాలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**-రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు**

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

ప్రముఖ సినీ నటుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాల కృష్ణ ఇటీవల అసెంబ్లీలో సినీనటుడు,పద్మ విభూషణ్, డా.మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి చేసిన వ్యంగ్య వ్యాఖ్యల పై తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత తీవ్రస్థాయిలో మండిపడింది.ఈ వ్యాఖ్యలపై బాలకృష్ణ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి వీరమల్ల విద్యా సాగర్ రావు డిమాండ్ చేశారు.శనివారం మీడియాతో మాట్లాడిన విద్యాసాగర్ రావు అసెంబ్లీ వంటి గౌరవ ప్రదమైన వేదిక పై చిరంజీవిని ఉద్దేశించి బాలకృష్ణ వ్యంగ్యంగా మాట్లాడటం ఏ మాత్రం భావ్యం కాదని అన్నారు. గతంలోనూ బాలకృష్ణ మెగా కుటుంబాన్ని కించపరిచేలా అనేకసార్లు అవమానకరంగా మాటా డారని ఆయన ఆరోపించారు.వివాదాలకు దూరంగా ఉండే చిరంజీవి ఎప్పుడూ వాటి పై స్పందించలేదని, అభిమానులుగా తాము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించామని విద్యాసాగర్ రావు తెలిపారు. బాలకృష్ణ కుటుంబం తీవ్ర వేధింపులకు గురై, జైలు పాలైనప్పుడు మెగా కుటుంబం అండగా నిలిచిందని, ఆయన కుటుంబం తిరిగి అధికారంలోకి రావడానికి కారణం మెగా కుటుంబమేనని ఆయన పునరు ద్ఘాటించారు. మెగా కుటుంబం అండగా నిలవకపోయుంటే మీ పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఒక్కసారి ఊహించుకుంటే మంచిదని, ఆయన బాలకృష్ణకు హితవు పలికారు. చిరంజీవి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటూ,కేవలం అభిమానులతో సామాజిక అంశాలపై దృష్టి పెడుతు న్నప్పటికీ, బాలకృష్ణ పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని విద్యాసాగర్ రావు తీవ్రంగా ఖండించారు.



బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు చిరంజీవి అభిమానులకు, మెగా కుటుంబానికి వెంటనే బహి రంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మరోసారి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే మెగా అభిమానుల తీవ్ర ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. వెంటనే స్పందించి, బహిరంగ క్షమాపణలు తెలపాలని డిమాండ్ చేస్తున్నామని, లేనియెడల బాలకృష్ణ ప్రజా క్షేత్రంలో తీవ్ర నిరసనలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని విద్యాసాగర్ రావు హెచ్చరించారు.

# అంగన్వాడి ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**- విడతల వారీగా సంక్షేమ ఫలాల అందజేత.బతుకమ్మ అంటేనే మహిళల పండుగ**

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు.**

**- మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

రాష్ట్రంలోని అంగన్వాడి, ఆశా వర్కర్ల సమస్యలను విడతలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి మంత్రి ఏకరూప దుస్తులను (యూని ఫామ్) పంపిణీ చేశారు. అంతకు ముందు గిరిజన భవన్‌లో ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలను మూసివేసే అవకాశం ఉందని ప్రచారంలో నిజం లేదని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అదనంగా పాఠశా లలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని,





అంగన్వాడి సెంటర్‌లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సిబ్బంది తమ స్వంత పిల్లలు లాగానే చూసుకోవాలని, ఏకరూప దుస్తులు అందని సిబ్బందికి త్వరలో అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయ వంతంగా పలు వ్యాపారాలు నిర్వహి స్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు.సోలార్ ప్లాంట్లు, ఆటోలు, వాహనాలు, బస్సుల కొనుగోలు కోసం బడ్డీలేని రుణాలను అందజేస్తు న్నామని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ప్రతి మహిళా సంఘం లో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. మహిళా సంఘం అంటే భరోసా అని, తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుం టారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగాయని అన్నారు. ములుగు నియోజకవర్గంలో రేషన్ ఇప్పటికే అర్హులను గుర్తించి పదివేలకు పైగా రేషన్ కార్డులను పంపిణీ



చేశామని, నూతన కార్డులను పంపిణీ చేయడమే కాకుండా వారికి సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్రంలోని పేదలందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని సీతక్క కోరారు. అనంతరం డి ఎల్ ఆర్ గార్డెన్‌లో మహిళలు, గెజిటెడ్ సంఘం ఏర్పాటు చేసిన బతుకమ్మలతో మహిళలతో కలసి మంత్రి బతుకమ్మ ఆడినారు. ఈ కార్యక్రమం లో డి డబ్ల్యూఓ తుల రవి, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేనీ, ప్రజా ప్రతినిధులు, సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రాలో బహుమతులు పొందండి

**- మొదటి బహుమతి 25 వేల రూపాయలు రెండో బహుమతి 15 వేలు, మూడో బహుమతి 10 వేల రూపాయలు..**

**- మణుగూరు ఆర్ టీ సి డిఎం శ్యాంసుందర్...**

మణుగూరు సెప్టెంబర్ 27, తెలంగాణ పత్రిక.



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 27వ తారీకు నుండి అక్టోబర్ 6 వ తారీకు వరకు డీలక్స్, సూపర్ లగ్జరీ ,లహరి ,ఏసి రాజధాని బస్సులలో ప్రయాణించి 50వేల విలువైన బహుమతులను గెలుచుకోండని మణుగూరు ఆర్ టీ సి డిఎం శ్యాం సుందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐతే బస్సుల్లో ప్రయాణం చేసిన ప్రయాణికులు, ప్రయాణం చేసిన టిక్కెట్ వెనకాల మీ పేరు ఫోన్ నెంబర్ను రాసి లక్కీ డ్రా బాక్స్ లో టికెట్ వేసినట్లయితే డ్రా తీసిన రోజు విజేతలకు విలువైన బహుమతులను అందజేస్తామని అన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు రెండో బహుమతిగా 15000రూపాయలు మూడో బహుమతిగా 10,000 రూపాయ లను అందించడం జరుగుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం సుఖమయం ఈ దసరా పండుగ సందర్భంలో ఈ అవకాశాన్ని మణుగూరు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు.

# దమ్మపేటలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



తెలంగాణ పత్రిక దమ్మపేట(సెప్టెంబర్ 27)

దమ్మపేట పాల్వంచ రోడ్‌లో వైస్ ఎం.పి.పి దారా మల్లికార్జునరావు కాంప్లెక్స్ వద్ద శివ శక్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెచ్చాని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గ బి. ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగ కార్యదర్శి యార్లగడ్డ శ్రీను ఇటీవలే హాస్పటల్ లో వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్, రావుల శ్రీను, అబ్దుల్ జిన్నా, గాజుబోయిన ఏసు, పాకనాటి శ్రీను, తాళ్ళ వెంకటేశ్వరరావు, శేషాద్రి, రూపా రాంబాబు, చక్రాల పోలరాజు తదితరులు ఉన్నారు.

# ఆ గ్రామానికి అనారోగ్యం పాలైతే మంచమే జడ్డి



పినపాక ఆర్ సి సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక :

కరకగూడెం మండలం ఆదివాసీ గ్రామమైన అశ్వాపురంపాడుకు చెందిన వృద్ధుడు మడకం మాసయ్య శుక్రవారం రాత్రి ఆరోగ్యం క్షీణించి అస్వస్థతకు గురయ్యాడు. మాసయ్యను హాస్పటల్‌కు తీసుకువచ్చేందుకు అంబులెన్స్ వచ్చేందుకు రహదారి సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మంచంలో కిలోమీటర్ మేర అటవీ మార్గం లో ప్రధాన రహదారి తీసుకొచ్చారు. అప్పటికి ప్రధాన రహదారి పై 108 సిద్ధంగా ఉండడంతో మణుగూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ




తెలంగాణ పత్రిక దమ్మపేట(సెప్టెంబర్ 27)

దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 39 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. శనివారం గండుగులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఇళ్ళ పత్రాలను అధి కారులు, ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రభుత్వం పేదల సొంత ఇంటి కల సాకారం చేయడానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తున్నా రని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు యర్రా వసంతరావు, కాసాని నాగప్రసాద్, కాసాని మంగేశ్వరరావు, మడివి నాగబాబు, మడకం రాజేష్, కామేశ్వరరావు, శాంతి కుమార్, సెక్రటరీ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ స్ఫూర్తితో పోరాడిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ: ఎమ్మెల్యే పాయం





పినపాక ఆర్ సి,, సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక)

గాంధీజీ స్ఫూర్తితో భారతదేశ స్వాతంత్రోద్యమంలో పాల్గొని, అవే విలువలను తమ జీవితాంతం పాటించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ దేశం గర్వించదగ్గ నేత అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరులో ఏర్పాటుచేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేడు ఆయన జయంతి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, మానవతావాదిగా కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పిరినాక నవీన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను పోలింగ్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి






పినపాక ఆర్ సి సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల విధులను పోలింగ్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీఓ వెంకటేశ్వర రావు ఎంఈఓ నాగయ్య సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం పినపాక మండలం ఈ.బయ్యారంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల రోజు నిర్వహించే విధుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జహీరోద్దిన్, ఎంపీఓ బాలాజీ, మాస్టర్ ట్రైనర్లు శ్రీహరి, రవీందర్రెడ్డి, రాం చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ తాతారావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడే మహిళలకు 30వేల రూపాయలు అందించిన బీసీ నాయకులు సత్తిబాబు



పినపాక ఆర్ సి, సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక)

పరమాత్మ తత్వాన్ని ప్రకృతితో అనుబంధాన్ని స్ఫురణకు తెచ్చే వేడుక బతుకమ్మ పండుగ అని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, బీసీ నాయకులు పోలిశెట్టి సత్తిబాబు అన్నారు. శనివారం బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని ఎల్చి రెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో బతుకమ్మ ఆడే మహిళలకు 30వేల రూపాయలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఘనమైన సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ ప్రపంచమంతా విస్తరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏల్చి రెడ్డిపల్లి గ్రామ యువత, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దాం

– సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 27



జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. లింగాలపల్లి, జమేదార్ బంజర్ గ్రామాల్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని, దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడారు అని అన్నారు. భారతదేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని దీని వలన నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేక పోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో మిగతా దేశాల్లో బానిస వ్యవస్థ ఏర్పడినపుడు,బానిసలు ఎటువంటి పరిస్థితులలో కూడా స్వాతంత్రులుగా గానీ, యజమానులుగా, కావడానికి వీలు లేదనే శాశ్వత నిషేదాలు లేవు అని అన్నారు. కాబట్టి వర్ణాల మధ్య కానీ, కులాల మధ్య కానీ ఉన్న తేడాలు బద్దలు కాలేదు అలాంటి గొప్ప విప్లవాత్మక మార్పు వర్గ ప్రాతిపదికగా జరిగే వర్గ పోరాటాల ద్వారానే జరుగుతుందని, ఈ దృక్పథంతో మనం కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను ఆ గొప్ప విప్లవ లక్ష్యంతో విజయవంతంగా మన మందరం శక్తి మేరకు కొనసాగించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పండూరి వీరబాబు, కుంజా కాంతారవు, తామా రాముడు, కాక రమేష్, వాడే గిరి, సున్నం నారాయణ, కాక మహాలక్ష్మి, సున్నం లక్ష్మి, వాడే జయ, కుంజా పాపరావు, తాటి వెంకటేష్, సున్నం జగన్, ఊకె మహేష్, గంగరాజు, తాటి రాఘవమ్మ, తాటి నిర్మల, కోర్రి దుర్గ, సుమ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ

కామారెడ్డి, సెప్టెంబర్ 27 ( తెలంగాణ పత్రిక )



క్విట్ ఇండియా ఉద్యమం, స్వతంత్ర ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లడుతూ తెలంగాణ తొలి, మలి దశ నికార్సైన ఉద్యమకారుడు, తెలంగాణ బాపూజీ, తెలంగాణకు అసలు సిసలు జాతి పిత మాజీ మంత్రి వర్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్, తెలంగాణ కొరకు మొట్ట మొదటి సారి తన శాసనసభ పదవికి రాజీనామా చేసిన, మంత్రి పదవిని త్యజించిన త్యాగశీలి, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరంశ్రమించిన శ్రామికుడు తన 96వ యేట రక్తం గడ్డ కట్టె చలిలో ఢిల్లీలో తెలంగాణ కొరకు దీక్ష చేసిన ధీశాలి సహకారోద్యమానికి నాంది పలికిన నాయకుడు ఎన్నో రకాల సామాజిక సంఘాలను స్థాపించిన, బీసీ సంక్షేమ, సహకార సంఘాలకు మార్గనిర్దేశం చేసిన బీసీ కుల బాంధవుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ బాపూజీ అని కొనియాడారు, ఆ మహనీయునికి భారత రత్న ఇవ్వాలి అని అన్నారు. వారి జయంతి సందర్భంగా బీసీ సంఘాలు,అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ క్రమంలో అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, బీసీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు సబ్బని ధర్మపురి, కృష్ణ హరి,రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ రాజేందర్,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌడ్, బీసీ యూత్ జిల్లా కార్యదర్శి మహేశ్, వివిధ బీసీ కూల సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ మైనారిటీ వివిధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము కందకం పాలు ప్రజలేమో రోగాల పాలు

– కందకంలో పాలకుల నిర్లక్ష్యంతో ఆగిపోయిన సమీకృత కూరగాయల మార్కెట్.
– రాత్రివేళలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిపోతుంది.
– ఆఖిలపక్ష ఐక్యవేదిక ఆగ్రహం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27:





వనపర్తి పట్టణం 10, 21వ వార్డు మధ్యలో ఆగిపోయిన సమీకృత కూరగాయల మార్కెట్ పరిశీలించిన ఐక్యవేదిక సభ్యులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు డా.సతీష్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 21వ వార్డులో ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన ఈ అభివృద్ధి పనులు కొంత పూర్తి చేశారు. మిగతాది అసంపూర్తిగా ఉండి, పిచ్చి మొక్కలు మొలవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, నిర్మాణంలో ఉన్న ఐరన్ కడ్డీలను దొంగలు దొంగలిస్తున్నారని,ప్రజల సొమ్ము దొంగ కాంట్రాక్టర్లు, దోచుకుపోతున్నారని, రాత్రి అయితే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. అంతేకాక ఈ నిర్మాణం పూర్తయితే రోడ్ల పై ఉన్న కూరగాయల మార్కెట్ మొత్తాన్ని అక్కడ ఏర్పాటు చేస్తారని ఆశించిన ప్రజలు అవి ఆగిపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు అయిందని, ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కూడా వాటిని పట్టించుకోకపోవడంతో అక్కడ పిచ్చి మొక్కలు మొలకెత్తి విష సర్పలు సంచారిస్తున్నాయి, అవి ఇళ్లల్లోకి వస్తున్నాయని అలాగే కందకంలో నీరు నిలిచి ప్రజలు రోగాల పాలు అవుతున్నారని గెలిచిన ప్రజా ప్రతినిధులు కనీసం పిచ్చి మొక్కలు కూడా తీలేదు, ప్రజలు వాపోతున్నారు. ఏ పని కూడా చేయలేని దద్దమ్మలకు రాబోవు ఎలక్షన్లలో మళ్ళీ ఓటు వేస్తారా? ఇది కాంట్రాక్టర్ తప్పా? ప్రభుత్వం తప్పా?వార్డు ప్రజలు గెలిపించుకున్న కౌన్సిలర్ అధినాయకుడి వెంట జిల్లా మొత్తం తిరుగుతాడు, కానీ తన వార్డులో ఉండే సమస్యలను మాత్రం కన్నెత్తి చూడడు. ప్రజల బాగోగులు చూడని నాయకులను ఓడించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, రామస్వామి, కురుమూర్తి, శివకుమార్, కృష్ణయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు పెద్దపీట ఐటిఐ అడ్వాన్సు టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

– ప్రభుత్వ విప్ ఐలయ్య.

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి :

యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వెయ్య దానికి రాష్ట్రంలో ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ను ప్రారంభించిందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదాద్రి భువన గిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఐటిఐ అడ్వాన్స్ టెక్నాల జీ సెంటర్‌ను ప్రారంభించి ముందుగా పూజ నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ 35కోట్లతో ఉపాధి మరియు శిక్షణ కేంద్రం ప్రారంభించ మన్నారు. యువత స్వయ ఉపాధి కోసమే ఇది అవసరమన్నారు. తొందర్లోనే జాబ్ మేళా యువతకు ప్రకటిస్తామన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు ఐటిఐ ఉపాధి కేంద్రాలు ప్రారంభించా మన్నారు. ఆలేరు ప్రాంతం నుండి హైదరాబాదుకు ఉపాధి కోసం యువత వెళ్తూ జీవనం సాగిస్తున్నారు దాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్ ప్రారంభించా మన్నారు. యువత మంచి ఉద్యోగరీత్యా కలిగి ఉండా లన్నారు. యువత చెడు అలవాట్లకు తిరగకుండా సన్మార్గంలో నడవాలన్నారు. ఇంటర్ విద్యతో యువతి యువకులు 17 ,18 సంవత్సరాల్లో ఉద్యోగం కోసం ట్రైనింగ్ ఇస్తూ జాబు ప్రకటిస్తామన్నారు. చదువుకున్న అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కాదని ఇలాంటివి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సీఎం రేవంత్ రెడ్డి యువతకు పెద్దపీట వెయ్యడంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కళాశాలలో 180 సీట్లు ఉండడంతో పూర్తిగా 180 సీట్లు భర్తీ చేశామన్నారు. ఆలేరుకు వన్నె తెచ్చే విధంగా యువత ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బండ్రు శోభారాణి, జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.





## బోధన్ లైన్స్ క్లబ్ శ్రీహరి సేవ ఆధ్వర్యంలోని అంగన్వాడి పాఠశాలకు రైస్ కుక్కర్ల పంపిణీ

తెలంగాణ పత్రిక: బోధన్ సెప్టెంబర్. 27.

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో లెన్ క్లబ్ ఆవరణలోని శ్రీహరి సేవ ఆధ్వర్యంలో అంగన్వాడి మహిళలకు ఉపాధ్యానీయులకు రైస్ కుక్కర్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి చిన్న పిల్లలకు సరి పడేవిధంగా ఎప్పటికప్పుడు పుష్టి కరమైన ఆహారం అందచేయాలని ఉద్దేశంతో రైస్ కుక్కర్లను అంగన్వాడి టీచర్లకు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా గత రోజులుగా భారీ వర్షాల కారణంగా హంగార్గా గ్రామ పంచాయతీకి అవసర మైన ఫర్నిచర్ అందజేశారు. లైన్స్ క్లబ్ కంటి ఆస్పత్రి రోగుల మెరుగైన సేవ నిమిత్తం నూతన వాహనాన్ని



ప్రారంభించారు. బోధన్ పట్టణానికి చెందిన విద్యార్థి ఐఐటీలో ర్యాంక్ సాధించినందున లక్ష రూపాయల విలువ గల ల్యాటాప్ విద్యార్థి తల్లిదండ్రులకు అంద జేశారు. పెగడపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ నిరుపేద ప్రజల కోసము అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం వలన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లైన్స్ క్లబ్ శ్రీ హరి సేవ సభ్యులకు



అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చేర్మెన్ తాహారబిన్ హుందన్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ శిల శంకర్ పీసీసీ గంగ శంకర్ అంగన్వాడి జిల్లా సిడిపిఓ పద్మ, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఎమ్మార్వో విటల్, మండల కాంగ్రెస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు
- కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన బీసీ సంఘాల నాయకులు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27:

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా వనపర్తి రాజీవ్ చౌక్ లో బాణాసంచా కాల్చారు. పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని, బిసి రిజర్వేషన్ల బీసీలకు న్యాయం జరిగిందని బీసీలు రాజకీయంగా ఎదగడానికి ఒక గొప్ప సువర్ణ



అవకాశంగా భావిస్తూ తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంఘల, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బోధన్ సబ్ కలెక్టర్ కేంద్రీయ విద్యాలయ కమిటీతో త్రైమాసిక సమావేశం

- తెలంగాణ పత్రిక: బోధన్ సెప్టెంబర్. 27.

బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు కేంద్రీయ విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులతో త్రైమాసిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కేంద్రీయ విద్యాలయాల కార్యచరణ కార్యపాల అభివృద్ధిపై పలు అంశాలు సమీక్షించి వాటి పై చర్చించడం జరిగింది. సమావేశంలో క్రింది ముఖ్యమైన అంశాలను పరిశీలి ంచారు: 1.కేంద్రీయ విద్యాలయానికి విద్యార్థుల మొత్తం అకాడమిక్ శాతం సమీక్షించడం విద్యార్థులు నేర్చుకునే విద్య పై ఫలితాలను మెరుగుపరచడానికి, ప్రదర్శన ప్రమాణాలను పెంపొందించడానికి వ్యూహా ల పై చర్చించడం. ప్రస్తుత విద్యా సంవత్సరానికి విద్యార్థుల ప్రవేశ స్థితి మెరుగు పరచడం.



2.విద్యార్థుల ప్రవేశ ప్రక్రియలు సాఫీగా జరగడానికి తీసుకున్న చర్యలు తీసుకోవడం.3.కేంద్రీయ విద్యాల య భవన నిర్మాణంకు తగిన వనరులను ఏర్పరచు కోవడం. కేంద్రీయ విద్యాలయానికి రోడ్ కనెక్టివిటీ సమక్షించడం పీఎం శ్రి స్కీమ్ కింద పాఠశాల అభివృద్ధికి నిధులపై కేటాయింపు చర్చించడం 4.విద్యార్థులు మరియు సిబ్బందికి సౌకర్యాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం. 5.విద్యార్థులకు ఆరోగ్యం పట్ల వైద్య పరీక్షలు చేయడం పిహెచ్సి పేగడపల్లి మరియు RBSC తో సమన్వయం చేసి విద్యార్థుల రెగ్యులర్ వైద్య తనిఖీలు నిర్వహించడం విద్యార్థుల నిరోధక ఆరోగ్య చర్యలు, విద్యార్థుల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తిం చడం పై ప్రాధాన్యత కల్పించి కేంద్రీయ విద్యాల యానికి అవసరమైన భవిష్యత్తు ప్రణాళికలు రాబోయే కార్యక్రమాలు, వనరుల కేటాయింపుపై విద్యార్థుల సంక్షేమం, సుస్థిర అభివృద్ధి కోసం వ్యూహాల రూప కల్పనలో ముఖ్యమైన అనేక అంశాలపై కేంద్రీయ విద్యాలయ కమిటీతో సబ్ కలెక్టర్ ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.

## అధిక వర్షాల వలన ప్రత్తి పంటలకు చర్యలు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27:

మండల వ్యవసాయ అధికారి ఏ నరసింహారావు ఏన్కూర్ మండలం జన్నారం గ్రామంలో ప్రత్తి మరియు వరి పంటలను పరిశీలించారు. వరి పంటలో యూరియా తగిన మోతాదు లో మోతాదు ను మించకుండా వాడాలని తెలిపారు. అధిక వర్షాల వలన ప్రత్తి తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించడం జరిగింది. మురుగునీటిని బయటకు పంపి వేరు కుళ్ళు తెగులు రాకుండా లీటర్ నీటికి 3 జి ఆర్ కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి మొక్కల మొదల చుట్టూ నేలపైన పోయాలి అని తెలిపారు. పంట రోగ నిరోధక శక్తి పెంచడానికి



మరియు పంట తక్షణ రికవరీ కోసం 13-0-45 (మల్టీకే) 5-10 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారీ చేయాలి. ప్రత్తిలో ఆకులు ఇటుక రంగులోకి మారిపోవడం మెగ్నీషియం లోపం వలన వస్తుందని లోప నివారణకు మెగ్నీషియం సల్ఫేట్ ను 10 జి ఆర్ /లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ప్రత్తి లో గులాబీ రంగు కాయ తొలిచూ పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.5 జి ఆర్ /ఎల్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవ్య, రైతులు పూలబాల నరసింహారావు, స్వర్ణ నరసింహారావు, నేలపట్ల వెంకటేశ్వర్లు, ఆడప రామారావు రావి విజయ ,నాగేశ్వరరావు, బత్తిని వాణి తదితర రైతులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారమందిస్తాం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఆధునికీకరణకు ప్రోత్సాహకమివ్వాలని గతంలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి పార్లమెంటులో చేసిన విజ్ఞప్తికి స్పందన పర్యావరణ అనుమతులిస్తామని ఎంపీ రామసహాయం కు తాజాగా పంపిన లేఖలో పేర్కొన్న కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ ఢిల్లీ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ( కేటీపీఎస్) మరో రెండు యూనిట్ల విస్తరణకు, ఆధునికీకరణకు ప్రోత్సాహకం అందించాల్సిందిగా పార్లమెంట్ వర్షాకా ల సమావేశాల్లో భాగంగా ఆగస్టు 20వ తేదీన 377వ నిబంధన కింద లేవనెత్తిన అంశానికి కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ ఈ అంశంపై సానుకూలత వ్యక్తం చేస్తూ ఎంపీ రఘురాం రెడ్డికి లేఖ పంపారు. ఆ వివరాలు ఇలా కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ కేటీపీఎస్-7వ దశ నిర్మాణా నికి 2015లో అనుమతులు మంజూరు చేయగా ప్రస్తుతం 1800మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని, నాలుగు యూనిట్లు పని చేస్తున్నాయని కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. అయితే దశల వారీగా పాత ప్లాంట్లు ఏ, బీ, సీ స్టేషన్ల కూల్చివేత జెన్కో బోర్డ్ ఆమోదం తర్వాత 2025 నాటికి పూర్తయ్యాయని పేర్కొన్నారు. రెండు 800 మెగావాట్ల యూనిట్ల స్థాపనకు టీజీ జెన్కో నివేదిక సిద్ధం చేయాల్సి ఉంది. పాత కేటీపీఎస్ స్టేషన్ వద్ద అందుబాటులో ఉన్న స్థలంలో రెండు 800 మెగా వాట్ల యూనిట్ల స్థాపనకు నివేదిక సిద్ధం చేయాల్సి ఒదిగా తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ టీజీజెన్కోకు సూచించారని, నివేదిక రావాల్సి ఉందని





పేర్కొన్నారు. టీజీ జెన్కో నిధులు సమకూరు స్తుందని, కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతుల ను సులభతరం చేస్తుందని, అలాగే బొగ్గు కేటాయిం పులకు కేంద్రం అవసరమైన మద్దతు ఇస్తుందని కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి తెలిపారు.

## తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన మహానీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

- మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు



వెల్దుర్తి మండల ప్రతిని సెప్టెంబర్, 27(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన మహనీయులు. ఆయన జీవితమంతా ప్రజల హక్కుల కోసం, తెలంగాణ ప్రత్యేకత కోసం అహర్నిశలు పోరాడారు. ఆయన త్యాగస్ఫూర్తి మనందరికీ స్ఫూర్తిదాయకం. పోలీసు సిబ్బంది సమాజ సేవలో, ప్రజల భద్రతలో నిరంతరం కృషి చేస్తూ, బాపూజీ చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు డి. ప్రసన్న కుమార్, శ్రీ సుభాష్ చంద్ర బోస్,రంగా నాయక్ , సిఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే విజయరమణారావు





పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని లక్ష్మిప్రసన్న ఫంక్షన్ హాల్లో శనివారం రోజున కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఓదెల మండలం లోని పలు గ్రామాలకు సంబందించిన 36 మంది లబ్ధిదారులకు రూ.36,04, 176 /- లక్షల రూపాయల విలువ గల చెక్కులను స్థానిక తహసీల్దార్ స్థానిక నాయకులతో కలిసి చెక్కులు పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింత కుంట విజయరమణారావు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దీరాజ్ కుమార్ ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఓదెల మల్లికార్జున దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి. ప్రభుత్వ విప్ ఐలయ్య



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఏజాస్ ,చింతకింది మురళి, చిక్క శ్రావణ్, బీజన భాస్కర్, మల్లెల శ్రీకాంత్, అంగిడి ఆంజనేయులు, నరేందర్, శ్రీధర్, సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



## ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు.



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అనురాధ దేవి, ఏపీఓ అరుణకుమారి, టెక్నికల్ అసిస్టెంట్ మానస, రామచంద్రయ్య చారి, కంప్యూటర్ ఆపరేటర్లు లక్ష్మీ, సరళ కళ్యాణి, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలు సర్పంచ్ ఎంపీటీసీలు గిరిజనులకే కేటాయించాలి

**- బానోత్ జంపన్న గిరిజన సంఘం నాయకులు**

సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం తెలంగాణ రాష్ట్రంలో ఇవాళ విడుదలైన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీ రిజర్వేషన్ వెలువడిన దృశ్య బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల నాయకులు బానోత్ జంపన్న మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో గిరిజన తండాలు కొన్ని గ్రామాలు బీసీలకు కేటాయించడం చాలా దుర్మా ర్గమైన చర్య అని ఈ రిజర్వేషన్ను వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో గిరిజన తండాలు ఓటును బహిష్కరిస్తామని హెచ్చరిస్తున్నాము వెంటనే స్పందించి అధికారులు గిరిజన తండాలను గిరిజనులకు మాత్రమే కేటాయిం చాలని మండలంలో గిరిజన తండాలు సర్పంచ్, ఎంపీటీసీలు గిరిజన తండాలకు మాత్రమే కేటాయించాలని ఖమ్మం జిల్లా అధికారులకు తెలంగాణ ప్రభుత్వానికి జంపన్న డిమాండ్ చేశారు.

## మండల గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా ఎర్రోళ్ల స్వామి గౌడ్ ఏకగ్రీవం**

లోకేశ్వరం సెప్టెంబర్ 27 ( తెలంగాణ పత్రిక):



లోకేశ్వరం మండలం కౌండిన్య గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రం లోని గౌడ సంఘం నందు శనివారం మండల సంఘ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకొని కౌండిన్య గౌడ సంఘం మండల అధ్యక్షులుగా ఎర్రోళ్ల స్వామి గౌడ్(ధర్మోరా), గౌరవ అధ్యక్షులుగా ఇలాసారం రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బాల పవన్ గౌడ్ (గడ్చందా), ప్రధాన కార్యదర్శిగా హరి గౌడ్(నగర్), కార్యదర్శిగా కైరి సాగర్ గౌడ్(బిలోలి), కోశాధికారిగా కొర్రోళ్ల రామా గౌడ్, సలహాదారులుగా భూమా గౌడ్, నర్సా గౌడ్, నాగేష్ గౌడ్ లను సంఘ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన స్వామి గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న గౌడ సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన వంతుగా గౌడ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సంఘ పటిష్టతకు పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబరు 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహాబూబాబాద్ జిల్లా, తెలంగాణ ఉద్యమకారుడు... స్వాతంత్ర సమర యోధుడు దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి కుల బాంధవులు ఘనంగా నిర్వహించారు. సంఘ నాయకులు బాపూజీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన మహనీయుడానీ అన్నారు. ఆయన జీవితమంతా ప్రజల హక్కుల కోసం, తెలంగాణ ప్రత్యేకత కోసంఅహర్నిశలు పోరాడిన మహానీయుడని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుసుమ రాజన్ బాబు, ఉపాధ్యక్షుడు వెల్దండ వేణు, టౌన్ అధ్యక్షుడు పూల యాదగిరి, దేవులపల్లి రాజు, మంచికట్ల రాము, సరోజన, కుడుకల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు పిఎసిఎస్. మహాజన సభ సమావేశము

**- పిఎసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబరు 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)





మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల కేంద్రంలోని పిఎసిఎస్. సర్వసభ్య మహాజన సభ సమావేశంలో, పిఎసిఎస్ చైర్మన్ చల్లాలింగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారము గా మన సంఘంలోని 1359 మంది ఎస్ఏటి. అప్పుదారుల నుండి అసలు, వడ్డీ కలుపుకొని 10.40 కోట్లు, 88 మంది ఎంటి అప్పుదారుల నుండి అసలు రెడ్డి కలుపుకొని 37లక్షలు మన సంఘమునకు మొత్తము 1447 మంది రైతుల నుండి 10.78 కోట్లు రావాల్సి ఉందని అన్నారు. అలాగే ఈ ఖరీఫ్ 01.04. 2025 నుండి మండలంలో, గ్రామాలలో రైతు బాంధవులకు, ఎలాంటి ఎరువుల కొరత లేకుండా కాంప్లెక్స్ మరియు డీఏపీ, యూరియాలు 35683 బస్తాల ఎరువులు సకాలంలో అందించామని, మార్కెఫెడ్ వారికి 1.01కోట్ల రూపాయలు సకాలం లో చెల్లించడమైనదని, ఇందుకు సహకరించిన జాయింట్ కలెక్టర్,జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, టీఎస్ మార్కెట్ ఫెడ్ మహబూబాబాద్ వారలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వరి ధాన్యము 01.04. 2024 నుండి రవి సీజన్లో 1739 రైతుల నుండి 1,93,905 బస్తాల ధాన్యము కొనుగోలు చేశామని, వాటి విలువ రూపాయలు 17.99 కోట్ల వ్యాపారం చేశామని, మనకు రెండు పంటలకు రావలసిన కమిషన్ (రబీ- ఖరీఫ్ కలుపుకొని) సుమారు 45 లక్షలు వస్తుందని భావిస్తున్నామని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ గూడూరు చైర్మన్ చల్లా లింగారెడ్డి తెలిపారు.

# పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

నార్సింగి సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా పట్టణం లో ఏర్పాటు చేసిన దుర్గ భవాని శరన్న వరాత్రుల ఉత్సవాలలో శనివారం శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ బాలానగర్ మల్లారెడ్డి హాస్పిటల్ హైదరాబాద్ సౌజన్యం తో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా శిబిరానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి ఉచితంగా మందుల ను పంపిణీ చేశారు. మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యం లో జనరల్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసర మున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడంతో పాటు అవసరమున్న వారికి హాస్పిటల్ తరపున బస్సును ఏర్పాటు చేసి హైదరాబాద్ లోని ఆసుపత్రికి తీసుకుని వెళ్లి చికిత్స అందించి తిరిగి గ్రామానికి చేరుస్తామని డాక్టర్ శుభం డాక్టర్ లిఖిత తెలిపారు. తొలి సారి దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని ఇంతలా స్పందన రావడం హర్షణీయమని శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అలాగే ఆదివారం ఉత్సవ సమితీ తరపున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుం దని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాద స్వీకరణ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల ని శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# శ్రీరంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ డే

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 27:







శ్రీరంగాపూర్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీరంగాపూర్లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మోజస్ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మౌలిక వసతులు గురించి పేరెంట్స్'కు వివరిస్తూ ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వడం జరుగింది. 24/7 మానసిక ఆరోగ్య హెల్ప్ లైన్ నెంబర్ 14416 హెల్ప్ కార్యక్రమం ద్వారా ధ్యానం, లైఫ్ స్కిల్స్, యాంటి డ్రగ్స్ పైన అవగాహన ఏర్పటు చేశారు, సైన్స్ విద్యార్థులకు ఫిజిక్స్ వాళ తరగతులు,ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్ తరగతులు సిఎ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి గురించి , విద్యార్థుల కొరకు బస్ లేని గ్రామాలకు సొంత ఖర్చులతో ఆటో ఏర్పాటు చేయటం. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అధ్యాపక బృందం సొంత ఖర్చులతో మధ్యాహ్న క్రీ కార్యక్రమం ఏర్పాటు చేయగా, దాతల సహకారంతో విద్యార్థులకు సంవత్సరం మొత్తం భోజనం ఏర్పాటు చేయటం. విద్యార్థుల గైర్హాజరు పై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి ఇంటికి వెళ్ళి విద్యార్థులను ప్రోత్సహించటం వంటి అంశాలను తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కూడా సూచనలు సలహాలు ఏమైనా సందేహాలు ఉంటే తెలుసుకొని ఇంకా కళాశాలను డెవలప్మెంట్ చేస్తామని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ సమావేశంలో కళాశాల బోధన సిబ్బంది బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆత్మగౌరవం,సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**-కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 27



బతుకమ్మ సంబరాల్లో భాగంగా శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మహిళలు సమిష్టిగా బతుకమ్మ ఆడటం వల్ల సాంఘీక ఐక్యత బలపడుతుందని తెలిపారు.తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన పేర్లతో బతుకమ్మ పండగ మహిళలు నిర్వహిస్తారని,ఈరోజు ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ కాగా ప్రకృతి ప్రసాదించిన తంగేడు, గునగ, బంతి మరియు రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఆట,పాటలతో పండుగ చేసుకోవడం నిజంగా కన్నులపండుగలా ఉందని ఈ వేడుకల్లో పాల్గొనడం అనందంగా ఉందన్నారు.అందరికి బతుకమ్మ శు భాకాంక్షలు తెలియజేశారు.మహిళా అధికారులు,సిబ్బంది ఉత్సాహకంగా బతుకమ్మ పాటలు పడుతూ బతుకమ్మ ఆడారు.మహిళలు బతుకమ్మ నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు, వాగుల వద్ద జాగ్రత్త వహించాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లు చేసినట్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, డిడబ్ల్యూవో నరేష్,మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెస్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



కోదాడ : సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక)

ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ పండుగ సంబరాలను శనివారం ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాల వేడుకను విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలల చైర్మన్ పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ అంటే జీవితాన్ని ఆహ్వానించడం అని ఈ పండుగను పార్వతీదేవిని పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ పంటల కోసం జరుపుకునే పండుగ అని బతుకమ్మను తెలంగాణలో తొమ్మిది రోజులు జరుపుకుంటారని అన్నారు. బతుకమ్మ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముకుందాపురం మాజీ సర్పంచ్ పందిరి కళావతి,యం యస్ విద్యా సంస్థల సీఈఓ యస్ యస్ రావు, ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు ఐనుద్దీన్ సునీత, మణి, వినీత, మమత,ప్రశాంతి, విజయ భాస్కర్, గోపి, రమేష్,ఆఫీస్ సిబ్బంది బ్రహ్మం, రామ్ సింగ్, పద్మ, విజయ ,మేరీ, రమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జెడ్పిటిసి ఎంపిటిసి స్థానాల రిజర్వేషన్ల ఖరారు

**– సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లపై ఆశావాహుల నిరాశ..**

నర్సంపేట సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికలు ఎట్టకేలకు శనివారం రోజు అధికారికంగా డ్రా ద్వారా నిర్వహించారు, దుగ్గొండి మండలంలో రిజర్వేషన్లు ఇవే ,దుగ్గొండి మండలంలో జెడ్పిటిసి స్థానం జనరల్ ఎంపీపీ స్థానం కూడా జనరల్, ఎంపీటీసీ స్థానాలు 12 అందులో ఎస్టి మహిళా 1. ఎస్సీ స్థానాలు 2. అందులో జనరల్ 1.మహిళా 2 బీసీ స్థానాలు 5 అందులో జనరల్ 3 మహిళా 2. జనరల్ స్థానాలు 4. అందులో జనరల్ మహిళా 2 జనరల్ 2. దుగ్గొండి మండల సర్పంచ్ స్థానాలు 34 ఎస్టి గ్రామపంచాయతీలు 3 ఎస్టి.మహిళలు 2 ఎస్టి జనరల్ 1. ఎస్సీ గ్రామపంచాయతీలు 5 ఎస్సీ జనరల్ 3 ఎస్సీ మహిళా 2. బీసీ గ్రామ పంచాయతీలో 14.బీసీ మహిళలు 6 బీసీ జనరల్ 8 జనరల్ గ్రామపంచాయతీలు12.జనరల్ మహిళా 6.జనరల్ 6 దుగ్గొండి మండల 12 ఎంపీటీసీ




రిసర్వేషన్స్ చాపలబండ ఎస్టి మహిళ,తొగర్రాయి బీసీ జనరల్, నాచినపెల్లి ఎస్సీ జనరల్, పొనకల్ జనరల్ మహిళ ,లక్ష్మీపురం జనరల్ మహిళ,వెంకటాపురం జనరల్, దుగ్గొండి బీసీ మహిళ,ముధునూరు బీసీ జనరల్ ,మల్లంపల్లి బీసీ మహిళ,మహ్మధపురం జనరల్, తిమ్మంపేట ఎస్సీమహిళ,చలపర్తి బీసీ జనరల్ గ్రామ పంచాయతీ స్థానాల వారిగా రిజర్వేషన్ల వివరాలు రాజ్య తండా ఎస్టీ మహిళలు, పీజీ తండా ఎస్టీ జనరల్, రేబల్లె ఎస్టీ మహిళలు, ముద్దునూరు ఎస్సీ మహిళలు, లక్ష్మీపురం ఎస్సీ మహిళలు, స్వామీ రావుపల్లె ఎస్సీ జనరల్, అడవిరంగాపూర్ ఎస్సీ జనరల్, రేకంపల్లె ఎస్సీ జనరల్, వెంకటాపూర్ బీసీ మహిళలు, చాపలబండ బీసీ జనరల్, చలపర్తి బీసీ జనరల్, మర్రిపల్లె బీసీ మహిళలు, తిమ్మంపేట బీసీ మహిళలు, దుగ్గొండి బీసీ జనరల్, నాచినపల్లి బీసీ జనరల్, మైసంపల్లె బీసీ జనరల్, కేశవపూర్ బీసీ మహిళలు, చంద్రయ్య పల్లె బీసీ జనరల్, మల్లంపల్లి బీసీ మహిళలు, మధిర బీసీ మహిళలు బండంపల్లె బీసీ జనరల్, మండపల్లె బీసీ మహిళలు బిక్కాజిపల్లె జనరల్, గూడి మహేశ్వరం జనరల్ మహిళలు, శివాజీ నగర్ జనరల్ మహిళలు, గూడ్డెలుగులపల్లె జనరల్, బొబ్బరొనిపల్లె జనరల్, గోల్లపల్లె జనరల్ మహిళలు, దేశాయిపల్లి జనరల్మహిళలు, మహ్మదాపురం జనరల్, పోనకల్. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో ఆల్ పార్టీస్ పొలిటిషన్ ముందు జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల కోసం డ్రా నిర్వహించారు.

# జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

వరంగల్ జిల్లా సెప్టెంబర్ 27, తెలంగాణ పత్రిక

శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డిలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.)





ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 11 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది.జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 11 స్థానాలకు గాను 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిబద్ధతకు మారు పేరు - కొండా లక్ష్మణ్ బాపూజీ

వాంకిడి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో బాపూజీ 110వ జయంతి ఘనంగా నిర్వహించారు. బహుజన నాయకులు బాపూజీని "నిబద్ధతకు మారు పేరు"గా ప్రశంసించారు. 1915 సెప్టెంబర్ 27న వాంకిడి గ్రామంలో జన్మించిన బాపూజీ, తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోశారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం ప్రజలకు ఆదర్శంగా నిలిచింది. చైర్మన్ గాదె అవినాష్, అశోక్ మహుల్కర్, దుర్గె దుర్గాజి తదితరులు బాపూజీ సేవల్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొత్త తరం వారికి ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని వక్తలు తెలిపారు. 2010 నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సేవ సదన్ చెబుతుంది. జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ మహిళా పారిశుద్ధ్య కార్మికులకు



చీరల పంపిణీ చేశారు. అంబేద్కర్ సంఘం నేతలను సన్మానించారు. సంస్థ కార్యకలాపాలు అంబేద్కర్ ఆశయ సాధనలో భాగమని నిర్వాహకులు తెలిపారు. లక్ష్మణ్ సేవా సదన్ కార్యదర్శి మాధవి దౌలత్, చంద్రశేఖర్ బౌద్. సమాజ చైతన్యం, సమానత్వం కోసం చేపట్టిన కార్యక్రమాలకు ప్రజల నుంచి స్పందన లభించింది. బాపూజీ ఆశయాల బాటలో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మాధవి దౌలత్,



కార్యదర్శి పసుపు నూరి చంద్ర శేఖర్,ఫీల్డ్ ఆఫీసర్ మాధవి రామచందర్,భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ అధ్యక్షులు శ్యాంరావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దీపక్ ,కార్యదర్శి రెంటికి ప్రతాప్ , విఠల్, నాగ్ సేన్ ఉప్రే రమేష్ డోంగ్రే, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లి కి పెద్దమ్మ తల్లి దేవాలయం నుండి చీర - సారె - పూజల్లో పాల్గొన్న

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాత పాల్వంచలోని మైసమ్మ తల్లికి పెద్దమ్మతల్లి దేవాలయం నుండి చీర – సారె బహుకరించారు. శనివారం పెద్దమ్మ తల్లి దేవాలయం నుండి దేవాలయ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావుతో పాటు పాలక వర్గ సభ్యులు, ప్రధానార్చకులు రమేష్ లు పాత పాల్వంచ దేవాలయం వద్దకు చీర, పసుపు, కుంకుమ, గాజులు తీసుకు వచ్చి దేవాలయం పూజారి పురాణం పవన్ శాస్త్రికి అందజేశారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలదేవి, దంపతులు



పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో,పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, డైరెక్టర్ చౌగాని పాపారావు, మాజీ పాలక వర్గ సభ్యులు ఎస్ ఆర్ వి కే, ఆచార్యులు, చింతా నాగరాజు, మైసమ్మ తల్లి దేవాలయం కమిటీ సభ్యులు మనసం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్, రౌతు మల్లేష్,గుగులోత్ మంగ్య, లింగయ్య, కరుకుల సతీష్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, వై. వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42% రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం: చెన్ను వెంకటరమణ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27 కూసుమంచి

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు చెన్ను వెంకటరమణ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం శు భపరిణామం అని అన్నారు. ఈ నిర్ణయం పట్ల %దీజ% లందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని, బీసీల



పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు, బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందని మరోసారి రుజువైందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా అండగా ఉండాలని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఎంబీసీల తరుపు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# "గుండె తడి"




నువ్వు భౌతికంగా లేని  
ఈ లోకాన నా జీవనం  
భయానకమని తెలుసు గానీ  
ఇంత కష్టమని వూహించలేదు  
నువ్వు లేనీ మన గృహం  
నిర్జీవ'మాయ గ్రహం  
నిను దూరం చేసినందుకు  
దేవతల మీదా కలదు ఆగ్రహం  
నేను ఎంత ప్రయత్నించినా..  
సాధించలేకున్నా మదిపై నిగ్రహం

నీ పట్ల నాకున్న ఆరాధన  
కలిగిస్తుంది ఎడతెగని ఆవేదన  
నీ వలన కలిగే ఈ వేదన  
ప్రారంభించెను జీవయాత్ర శోధన  
అన్నివిషయాలు నాకు చెప్పే నువ్వు  
ఏం చెప్పక మాయమైతివి ఏం చేయను?  
ఎంత ఆపినా ఆగనివి  
నీతో నా జ్ఞాపకాల అలలు  
ఎంత తెంచినా తెగనివి  
నీ ప్రేమపాశాల వలలు

అమ్మా!నువ్వు లేని ఈ భూలోకం  
నాకు నిత్యం ప్రత్యక్ష నరకం  
నీ బంధాల గట్లు తెంచుకుని  
నువ్వు బానే చేరావు స్వర్గద్వారాల!  
నీ ప్రేమాదరణ స్పర్శ దూరమై  
నే మునుగుతున్న కన్నీటిప్రవాహాల  
అనారోగ్యంతో నువ్వు హింసపడ్డ దినాలు  
తెలిపాయి మనిషిగా నా అశక్తతలను  
నువ్వు లేక నేను ఒంటరి ప్రాణిని  
నా ఎద బాధ ఎవరికి చెప్పుకోను?

నిన్నలా నిర్జీవంగా చూసిన చెడు గంటలు  
నా నిదురను కాలుస్తున్న గుండెమంటలు  
నిను కాల్చిన అక్కడి చితిమంట చల్లారినా  
నా ఎదనింకా కాలుస్తూ రగులుతున్నది  
నీ శరీరాన చేరి బయటకు వెళ్ళని నీరు  
నా కనుల నుండి జారుతున్న అశ్రుధార తల్లీ!  
అమ్మా!వెచ్చని ఈ కన్నీటిపుష్పాల గాలి  
నా చిన్ని 'గుండె తడి'ని ఆరబెట్టేనా?

: వల్లాల విజయలక్ష్మి ఆలేరు

# బాధిత కుటుంబాన్ని పరమార్శ

**-మాజీ సర్పంచ్ కమల రాజేశ్వరరావు ఆర్థిక సాయం**

ఆత్మకూరు సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక):



ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన బుగ్గ సాల్మన్ కుటుంబాన్ని మాజీ గ్రామ సర్పంచ్ కమలా రాజేశ్వర్ రావుపరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో, కొమ్ముల కిరణ్ ఎలుకటి రాజుగారు. కొమ్ముల రఘు పోలేపాక హరీష్ ఎలుకటి నాగేంద్రబాబు. ఒర్రె నాగరాజు వేల్పుల గణేష్ నవీండ్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత గుడికి చేరుకున్న మాజీ ఎంపీపీ, సర్పంచ్



తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలంలో మాజీ ఎంపీపీ, సర్పంచ్ గుండె నిర్మల విజేందర్ గౌడ్ శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అచ్చంపేట నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి బలోపేతం కృషి చేసి పూర్వవైభం తేవాలని కేటీఆర్ గుండె విజేందర్ గౌడ్ కు బాధ్యత అప్పగించినట్లు తెలుస్తోంది .గత కొంతకాలంగా అచ్చంపేట నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గువ్వల బాలరాజు బిఆర్ఎస్ పార్టీ వీడి బిజెపి పార్టీలో చేరారు. ప్రస్తుతానికి అచ్చంపేట నియోజకవర్గం మర్రి జనార్దన్ రెడ్డి ఇన్చార్జియా కార్యకర్తలకు అండగా ఉండడంతో గుండె విజేందర్ రాక కార్యకర్తలకు ఆనందాన్ని ఇవ్వడంతో బిఆర్ఎస్ కార్యకర్తలందరూ ధైర్యంగా ఉండండి, మీకు అండగా ఉంటా అంటూ గుండె నిర్మల విజేందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ లక్ష్మారెడ్డి జగదీశ్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెళ్ళండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ మెడికల్ క్యాంపు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27:

నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశ ఆరోగ్య ముఖచిత్రం మార్చే దిశగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పేరుతో దేశవ్యాప్తంగా వైద్య ఆరోగ్య క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గాజులరామారం డివిజన్ పరిధి శివపురం కాలనీ మెడికల్ హెల్త్ సెంటర్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లీగల్ కన్వీనర్ శివానంద్, అధ్యక్షులు సాయినాథ్, కార్యదర్శి జ్ఞానేశ్వర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్ ఠాకూర్,శ్రీనివాస్,రేవతి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ బండారి, శివ సాయి హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్, మహేష్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చక్రధర్ , క్యాప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష, రఘునాథ్, నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఏఎన్ఎంస, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.ద

## శ్రీధరణి మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో ఉచిత హెల్త్ క్యాంప్



యాదగిరిగుట్ట సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శ్రీ ధరణి మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో శనివారం అఖిలభారత పద్మశాలి సత్రం ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వాసులకు బిపి, షుగర్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు .ఈ కార్యక్రమంలో శ్రీ ధరణి హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ రేవంత్ జనరల్ సర్జన్, డాక్టర్ రాకేష్ గౌడ్ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ స్రవంతి గైనకాలజిస్ట్ ,డాక్టర్ జగదీష్ బాబు ఆర్థోపెడిక్, డాక్టర్ రమేష్ ,హాస్పిటల్ ఎండి శ్రీకర్ అండ్ శ్రీలక్ష్మి, సీఈఓ మద్దెల కరుణాకర్ ,మేనేజర్ రవి, మహేష్, నరేందర్ శంకర్ ,స్వాతి,సంతోష పాల్గొన్నారు.

## ఎట్టకేలకు జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలు ఖరారు




పరకాల నియోజకవర్గం సెప్టెంబర్ 27

గీసుకొండ మండలం ఎంపీటీసీ స్థానాలు...09. ఎంపీపీ రిజర్వేషన్ ఎస్సీ... జనరల్ . 1) మచ్చాపూర్ జనరల్ 2) విశ్వనాథపురం జనరల్ ఎంపీటీసీ రిజర్వేషన్...బీసీ 1) వంచనగిరి జనరల్ 2) శాయ0పేట మహిళా 3) ఊకల్ మహిళా 4) గీసుకొండ జనరల్ ఎంపీటీసీరిజర్వేషన్... ఎస్సీ.1) ఏలూకుర్తి మహిళా 2) మనుగొండ జనరల్ . ఎంపీటీసీ రిజర్వేషన్... బియస్ టి 1) కొమ్మాల మహిళా సర్పంచ్ స్థానాలు...21.సర్పంచ్ రిజర్వేషన్...జనరల్ 1) మచ్చాపూర్ మహిళా 2) అరేపల్లి జనరల్ 3)గంగదేవిపల్లి మహిళా 4) కోనాయమాకుల జనరల్ 5) న0దానాయక్ తండ జనరల్. సర్పంచ్ రిజర్వేషన్...బీసీ1) చంద్రయ్యపల్లి జనరల్ .2) మనుగొండ జనరల్ 3) ఊకల్ జనరల్ 4) గీసుకొండ మహిళా 5) కొమ్మాల జనరల్ 6) బొడ్డుచింతలపల్లి మహిళా 7) రాంపూర్ మహిళా 8) మరియాపురం మహిళా సర్పంచ్.రిజర్వేషన్... ఎస్సీ.1) ఏలూకుర్తి మహిళా 2)అన0తారం జనరల్ 3) వ0చనగిరి మహిళా 4) శాయ0పేట జనరల్ సర్పంచ్ రిజర్వేషన్... యస్ టి.1) సూర్యతండ జనరల్ 2) దశృతండ మహిళా 3) హార్జ్యతండ జనరల్ 4) విశ్వనాదపురం జనరల్.

## బోయినపల్లి వినోద్ కుమార్ని మర్యాదపూర్వకంగా కలిసిన రవి కుమార్ యాదవ్

**– శేరిలింగంపల్లి 106వ డివిజన్లో మన బస్తి బాట కార్యక్రమం గురించి చర్చ.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27.



మాజీ ఎంపీ శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి 106వ డివిజన్లో మారబోయిన రవి యాదవ్ నేతృత్వంలో 'మన బస్తి బాట' కార్యక్రమం గురించి వివరంగా చర్చించారు. మన బస్తి బాట కార్యక్రమం యొక్క విజయాలను వినోద్ కుమార్ అవగాహన చేసారు, ప్రజల సమస్యల నేరుగా పరిష్కార ప్రక్రియపై చర్చ జరిగింది, వినోద్ కుమార్ రవి యాదవ్ యొక్క ప్రయత్నాలను అభినందించారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ. యువ నాయకులు ఇలా ప్రజల సమస్యలను నేరుగా అవగాహన చేసుకుని పరిష్కరించడం అత్యంత ప్రశంసనీయం. రవి యాదవ్ ఈ సేవా భావన అనుకరణీయం.వినోద్ కుమార్ అనుభవం మరియు మార్గదర్శకత్వం మాకు చాలా ఉపయోగపడుతుంది. ప్రజల సేవ మరియు పార్టీ కోసం మేం మా పనిని మరింత ప్రభావవంతంగా చేస్తాము ఆయన తెలిపారు.

## సర్పంచ్,ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

కోదాడ :సెప్టెంబర్27 ( తెలంగాణ పత్రిక )



కోదాడ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.నియోజకవర్గం లోని గ్రామ పంచాయతీలు, మండలాలలోని వార్డులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయింది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఎంపీడీవోలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేశారు. అదేవిధంగా మండలాల పరిధిలో ఎంపీటీసీలు,సర్పంచ్‌ల రిజర్వేషన్లను శనివారం ఆర్డీవో కార్యాలయం లో నిర్వహించారు.2011జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లను నిర్ణయించగా,2024 లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన సర్వే ఆధారంగా బీసీల రిజర్వేషన్లు ఖరారు చేయడం విశేషం.కోదాడ మండల సర్పంచ్ ల రిజర్వేషన్లు అడ్లూరు బీసీ మహిళ,అల్వాలపురం బీసీ జనరల్,బిక్యా తండా జనరల్, చిమిర్యాల జనరల్, దొరకుంట బీసీ జనరల్, గణపవరం ఎస్సీ మహిళా, గుడిబండ ఎస్సీ జనరల్, కాపుగల్లు బీసీ జనరల్, కూచిపూడి జనరల్, కూచిపూడి తండా ఎస్టీ జనరల్, నల్లబండ గూడెం బీసీ జనరల్, రామలక్ష్మం పురం జనరల్ మహిళ, రెడ్లకుంట ఎస్సీ జనరల్, తొగర్రాయి బీసీ మహిళ రిజర్వేషన్లు ప్రకటించారు. దీంతో గ్రామాలలో మొదలైంది రాజకీయ వేడి మొదలైంది.

## స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**– లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**-వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27:




వనపర్తి జిల్లా పోలీసుకార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ అణగారిన వర్గాల హకుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ గారు అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండా లక్ష్మణ, తర్వాత 1967, 1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్‌గా, అనంతరం దామోదరం సంజీవయ్య గారి క్యాబినేట్‌లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష, ఢిల్లీలో జంతర్‌మంతర్‌లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డిఎస్పీ, ఉమా మహేశ్వర్ రావు కార్యాలయం ఏఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీజీరాల్డ్ సింగరేణి సంస్థ నందు అసిస్టెంట్ ఇంజనీర్ గా ఉద్యోగాన్ని ప్రారంభించిన

**-కొత్తగూడెం సింగరేణి ఏరియా వైస్ ప్రెసిడెంట్,ఎండి రజాక్**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి:-వర్క్ షాప్స్ మరియు ఎనర్జీ మేనేజ్మెంట్ జి.యం గా కార్పొరేట్ నందు పదవి విరమణ చేయుచున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ నందు డివై.ఎస్.ఈ, ఏ.ఉపేందర్ బాబు అధ్యక్షతన ఏరియా వర్క్ షాప్,డీజీఎం క్రిస్టఫర్ ఆధ్వర్యం లో, వర్క్ షాప్ నందు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది, వక్తలు మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజనీర్ నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎన్నో ప్రాజెక్టులను సునాయాసంగా నిర్వర్తించి తోటి అధికారుల మన్ననలు పొంది, అధికారిగా ప్రశంసలు పొంది జి.ఎం గా కార్పొరేట్ హెడ్ ఆఫీస్ నందు పదవి విరమణ చేయుచున్న వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అభినందనలు తెలియజేశారు, అలాగే వారు ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులతో ప్రశాంత వాతావరణంలో గడపాలని ఆ దేవుని కోరుకుంటున్నాం అని సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమం లో అధికారులు, ఎజిఎం సూర్యనారాయణ రాజు, వర్క్ షాప్ ఇంజనీర్స్, బి శంకర్, టి అనిల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి,ఎం.డి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ, బ్రాంచ్ సెక్రెటరీ మెంగని అశోక్, సూపర్వైజర్స్ యు రమేష్ బాబు, రోషన్, డి భానుచందర్, ఎస్డి.యకుబుద్దీన్, కరుణాకర్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కబడ్డీ క్రీడోత్సవాల ప్రారంభోత్సవం

**-గూడూరు శివాజీ యువసేన యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో**

**-ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 27. (తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో శివాజీ యువసేన యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన, కబడ్డీ టోర్నమెంట్ కు ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథిగా విచ్చేసి, కబడ్డీ క్రీడోత్సవాలను ప్రారంభించిన, మహబూబా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్. వారితో పాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా నాయకులు బుడిగే సతీష్ గౌడ్, బొల్లికొండ మధు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధారావత్ కిషన్, ధర్మేందర్, పానుగంటి అజయ్, శివాజీ యువసేన యూత్ క్లబ్ సభ్యులు దానవోయిన మధు, శాంతి వర్ధన్, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాలపేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ



నంగునూరు, సెప్టెంబరు 27(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలో శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాధారణంగా తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ ఈ పండుగ వేడుకలను రాజగోపాల పేటలో ఏడవ రోజు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకను జరుపుకునే చాలామంది ఆడపడుచులకు తమ పుట్టినింట్లో, మెట్టినింట్లో రెండు చోట్ల సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకునే అవకాశం కల్గుతుంది. శనివారం సాయంత్రం వరకు బతుకమ్మలు ఆడిన మహిళలు చెరువు గట్టు వద్దకు చేరుకుని అక్కడ బతుకమ్మలు ఆడిన అనంతరం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు సందడిగా గడిపారు.

# పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## మంత్రి దామోదర్ రాజనర్సింహ







**-యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ లు.**

**-సంగారెడ్డి లో ఏటీసీ సెంటర్ను ప్రారంభించిన మంత్రి.**

(తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి):-

రాష్ట్రంలో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ఎ. రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో హైదరాబాద్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సంగారెడ్డి ITI ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ATC కేంద్రం ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని యువకుల్లో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అన్ని జిల్లాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభిస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డి లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఎస్పీ పరితోష్ పంకజ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు ... మన పిల్లలు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యవసరమని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక నైపుణ్యం ఉంటుందని దాన్ని గుర్తించి దిశా నిర్దేశ్యం చేస్తే భవిష్యత్తులో ఆ పిల్లలు ధైర్యంగా స్వయంకృషితో ఎదగగలరు అని మంత్రి అన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులు, యువకుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నది అన్నారు. సంగారెడ్డి ఐటిఐ సుమారు పని ఉంది ఎకరాల విస్తీర్ణంలో 1963లో ప్రారంభించబడిందన్నారు. 63 సంవత్సరాల చరిత్ర కలిగిన ఐటిఐగా సంగారెడ్డి ఐటిఐ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన ఎంతోమంది బిహెచ్ఇఎల్, ఓడిఎఫ్, బీడీఎల్ లాంటి జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు పొందారన్నారు. ప్రస్తుతం ఐటిఐ తో ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని ఐటిఐ తో పాటు ,ఇతర నైపుణ్యాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ పై శిక్షణ అందిస్తే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి అన్న ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో మూడు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి, పటాన్చెరు, హత్నూర ఐటిఐ లలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఏటిసి కేంద్రం ఏర్పాటుకు సుమారు 40 కోట్ల రూపాయలను అధునాతన పరికరాలకు కొనుగోలు కోసం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహాయకారంతో ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా సాంకేతిక రంగంలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలన్నట్లు తెలిపారు రాబోయే రోజుల్లో ఈ కేంద్రాలు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను నేర్పి పోటీ ప్రపంచంలో విజయవంతంగా ఉపాధి పొందేందుకు సహాయపడతాయి అన్నారు. కేవలం అబ్బాయిలకే కాకుండా అమ్మాయిలకు కూడా స్ఫూర్తి స్ఫూర్తి పొందాలని అన్నారు . జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ౹ విద్యార్థులు ఈ సెంటర్ ద్వారా కొత్త టెక్నాలజీలను నేర్చుకొని భవిష్యత్తులో స్వయంకృషితో ధైర్యంగా ముందుకు వెళ్తారన్న విశ్వాసాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య వ్యక్తం చేశారు. ట్రైనింగ్ కేంద్రంలో ఫ్యూచర్ జాబ్స్‌కు కావాల్సిన కొత్త టెక్నాలజీలు , స్కిల్స్ పై శిక్షణ అందిస్తున్నారు. గతంలో అడ్మిషన్ల లో సీట్లు నింపడం కష్టమయ్యేది , ఈసారి 172 సీట్లు ఓపెన్ చేసినందున 380 మంది కొత్త అడ్మిషన్స్ పూర్తి అయ్యాయి.ఇప్పుడు ఏటీసీ లో శిక్షణ పొందుతున్న ప్రతి విద్యార్థికి భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు . విద్యార్థులు కళాశాలకు 100% హాజరు కావడానికి కృషి చేయాలని, విద్యార్థులు తమ సందేహాలను ఉపాధ్యాయుల నుండి స్పష్టంగా తెలుసుకుని, సహజంగా ఆచరించాలని సూచించారు. మన జిల్లాలో 4 వేలకు కి పైగా ఇండస్ట్రీస్ ఉన్నందున, ఈ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులు ఆ ఇండస్ట్రీస్‌లో ప్లేస్‌మెంట్స్ పొందే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు . టీజీఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను అమలుచేస్తుందని తెలిపారు . ప్రభుత్వం వచ్చిన తర్వాత 35 వేల ఉద్యోగాలు కల్పించడం గర్వకారణమని ఆమె తెలిపారు .రాష్ట్రంలో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం గర్వించదగ్గ విషయం అని చెప్పారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, జహీరాబాద్ నిమ్స్‌లో స్థానికులకు ప్రత్యేక అవకాశం కల్పించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని టీజీఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , ఆత్మ కమిటీ చైర్మన్ రాంరెడ్డి , అదనపు లేబర్ కమిషనర్ గంగాధర్ , ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులపై వివక్షతను మానుకోవాలి -బోనస్ 15 శాతం చెల్లించాలి

**-కోల్ ఇండియా వేతనాలు సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయాలి - ఐఎఫ్‌టియు**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 27 ( తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం పట్టణంలోని జిఎం కార్యాలయం ఎదుట ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఒకే కుటుంబం అని చెబుతూ కాంట్రాక్టు కార్మికుల శ్రమను కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులకు కేవలం 500 రూపాయల బోనస్ ప్రకటించడం రోజుకు ఒక్క రూపాయి ముప్పై పైసలకే సమానం అవుతుందని, ఇది కాంట్రాక్టు కార్మికుల గౌరవాన్ని అవమానపరచడమేనని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి సాధించిన 6,930 కోట్ల లాభాల నుంచి 15 శాతం బోనస్ కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని యాజమాన్యం వెంటనే పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సుమారు 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఓపెన్‌కాస్ట్, అండర్‌గ్రౌండ్ గనులు, ఉత్పత్తి మరియు ఉత్పత్తి యేతర విభాగాల్లో కష్టపడి పనిచేస్తున్నారని, శాశ్వత కార్మికులు చేసే పనులన్నింటినీ కాంట్రాక్టు కార్మికులు నిర్వర్తిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అయినప్పటికీ 2013 నుండి కోల్ ఇండియా హై పవర్ కమిటీ వేతనాలు కాంట్రాక్టు కార్మికులకు చెల్లించకపోవడం ఘోర అన్యాయమని అన్నారు. సింగరేణి నిరంతరం లాభాలు ఆర్జించడం వెనుక కాంట్రాక్టు కార్మికుల శ్రమే ప్రధాన కారణమని, అయినప్పటికీ వారికి చట్టబద్ధమైన వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలు అందించడం జరగకపోవడం దారుణమని విమర్శించారు. యాజమాన్యం తక్షణమే స్పందించి - అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 15 శాతం బోనస్ చెల్లించాలి. కోల్ ఇండియా హై పవర్ కమిటీ వేతనాలను అమలు చేయాలి. సులభ్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇతర సౌకర్యాలు కల్పించాలి. ప్రతీ విభాగంలో 26 రోజులపాటు పని కల్పించాలి. బొగ్గు ఉత్పత్తిలో పాల్గొనే కార్మికులకు పదకొండో వేతన ఒప్పందం ప్రకారం బేసిక్ వేతనాలు అమలు చేయాలి. ఖాళీగా ఉన్న కంపెనీ క్వార్టర్స్‌ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలి. ఈ ధర్నా అనంతరం జిఎం కార్యాలయానికి వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మోత్కూరు మల్లికార్జున్, రీజియన్ కార్యదర్శి ఎన్. సంజీవ్, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శరత్, సులభ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాజేశ్వరి, ఉలికి బాబా, వెంకన్న, లక్ష్మి, అవినాష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలను సాగు చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం

**-గంజాయి సాగు అక్రమ రవాణా పై చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరిక**

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ కొమురం భీమ్ జిల్లా:



జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్ బృందం ఈరోజు జైనూర్ మండలం, జడుగూడ - ధాబోలీ గ్రామ శివారులో అక్రమంగా గంజాయి పంట సాగు చేస్తున్న ఒకరిని పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిలు తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... జైనూర్ మండలం ధాబోలీ గ్రామనికి చెందిన అర్ధం లక్ష్మణ్ తన వ్యవసాయ భూమిలో 10 గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తూన్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందం గుర్తించినట్లు తెలిపారు. అనంతరం పట్టుబడిన నిందితుడిని మరియు గంజాయి మొక్కలను జైనూర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించగా, పోలీస్ స్టేషన్ నందు ఎస్సై రవికుమార్, లక్ష్మణ్ పై కేసు నమోదు చేశారు. గంజాయి లాంటి మాదక ద్రవ్యాల సాగు, వినియోగం, రవాణా, విక్రయం వంటి చట్టవ్యతిరేక చర్యలు నేరమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే గంజాయి వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా లేదా 8712670551 నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, వివరాలు తెలిపిన వారి విషయాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ టాస్క్ నందు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్స్ విజయ్ రమేష్ సంజీవ్ దేవేందర్ లు పాల్గొన్నారు.

# అన్నదానం అమ్మవారికి ఎంతో ప్రీతికరం

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అన్నదానం అమ్మవారికి ఎంతో ప్రీతికరమైనదనీ,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస కాలనీ, కేటీపీఎస్,రాధా కృష్ణ దేవాలయం లో శనివారం జరిగిన అన్నదానం కార్యక్రమాలలో,కొత్వాల, పాల్గొన్నారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని అన్నారు. అన్నదానం చేసే వారికి అమ్మవారి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉంటాయని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో,కందుకూరి రాము, దారా చిరంజీవి, వై. వెంకటేశ్వరరావు, వజ్జల రాము, యాసా రాంచంద్రారెడ్డి, పి, రాంబాబు, మురళీ, యమ్మన వెంకటేశ్వరరావు, రేనాటి మాధవరావు, ఎస్.కె,. జాని, వేణు, కళ్యాణి, మోహన్, సందు ప్రభాకర్, అజిత్, ధర్మరాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు పాటించాలి



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్27(తెలంగాణ పత్రిక)

వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలను రైతులు తప్పకుండా పాటించాలని జన్నారం మండలంలోని పొన్కల్ క్లస్టర్ ఏఈఓ త్రిసంధ్య అన్నారు. శనివారం పొన్కల్ గ్రామ శివారులో రైతులు వేసిన వరి పంటను ఆమె పరిశీలించారు. రైతులకు ఇటీవల 'నాణ్యమైన విత్తనం ప్రతి రైతుకు' అనే పథకంలో భాగంగా వరి విత్తనాలు అందజేశామన్నారు. ఆ విత్తనాలతో వేసిన వరి పంట ఎదుగుదశలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నేడు జన్నారంలో ఎమ్మెల్యే పర్యటన

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్27(తెలంగాణ పత్రిక)



ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదివారం జన్నారం మండలంలో పర్యటించనున్నారని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జన్నారం మండలం ఆర్ఆర్ఎస్ హాల్లో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3 గంటలకు మండలంలోని బాదంపల్లి గ్రామంలో నవరాత్రుల సందర్భంగా దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు.

# నేల వాలిన మొక్కజొన్న

**-సుమారు 50 ఎకరాలు**

**-గత వారం రోజుల గా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చేతికి అందిన పంట నేలపాలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం లోని, రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ని మంచనపల్లి శివారులో, సుమారు 50 ఎకరాలు గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చేతికి అందిన పంట నేరపాలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు. ఆరుగురు రైతులకు చెందిన మొక్కజొన్న పూర్తిగానేల వాలిందని, ఈ రైతులను ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని భుక్యరాజు ప్రభుత్వ వ్యవసాయ అధికారులను కోరారు .

## విద్యార్థులు సాంకేతిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్27(తెలంగాణ పత్రిక)

విద్యార్థులు సాంకేతిక విద్యను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను శనివారం వారు ప్రారంభించారు. విద్యార్థులకు పారిశ్రామిక సాంకేతిక విద్యను అందించేందుకు ఏటీసీ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆయా కోర్సులలో విద్యార్థులు నైపుణ్యం సాధించి ముందడుగు వేయాలన్నారు. అనంతరం ఏటీసీ సెంటర్లో వివిధ కోర్సుల విభాగాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ అల్లం రవి, తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ బండి రాములు,కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జీతాల కోసం పారిశుద్ధ కార్మికుల దీక్ష

-పండగ నేపథ్యంలో అరిగోసలు పడుతున్నామని కార్మికుల ఆవేదన



ముస్తాబాద్ సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో గ్రామపంచాయతీ ముందు పారిశుధ్య కార్మికులు దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతాలు రాక మూడు నెలలు అవుతుందని పండగ నేపథ్యంలో పిల్లలకు కొత్త బట్టలు, నిత్యవసర సరుకులు కొనడానికి కూడా డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు వస్తేనే విధులు నిర్వర్తిస్తామని లేకపోతే సమ్మె యధావిధిగా కొనసాగిస్తామని అన్నారు.ఈ దీక్షకి బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు,సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు,పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి,మెంగని మనోహర్,శీలం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాలు ను అభినందించిన హైకోర్టు న్యాయమూర్తి




కామారెడ్డి, సెప్టెంబర్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింహారావు అభినందించి,సన్మానించడం జరిగింది. 18 సంవత్సరాల నుండి ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం,తలసేమియా వ్యాధితో బాధడుతున్న చిన్నారుల కోసం రెండు సంవత్సరాలలో ఐదువేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం,వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకు గాను అభినందించి,సన్మానించడం జరిగింది. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ హెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి నాగరాణి, సూపర్ఇండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి లకు డాక్టర్ బాలు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలకు కాపాడడానికి మరింతగా కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్యపిడరేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు సంయుక్తంగాకృషి చేస్తామని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేస్తున్న రక్తదాతలకు,సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

-తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సీనియర్ నాయకులు చీమల వెంకటేష్ యాదవ్

రంగారెడ్డి సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-



స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి అని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సీనియర్ నాయకులు చీమల వెంకటేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో ఏ ఒక్క మండలం కూడా జడ్పీటీసీ,ఎంపీపీ స్థానాలు వికలాంగులకు కేటాయించకపోవడం చాలా దారుణమని,నియోజకవర్గంలో వికలాంగుల జనాభా లక్షకు పైగా,దాదాపు వేల ఓటర్లకు పైగా ఉన్న వికలాంగులకు జనాభాకు,ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో స్థానంలో ఉన్న వికలాంగులకు జనాభాకు ఒక్క స్థానాన్ని కేటాయించకపోవడం వికలాంగులను అన్యాయం చెయ్యడమే అవుతుంది అని తెలిపారు. దేశానికి స్వతంత్రం వచ్చిన నుండి నేటి వరకు వికలాంగులకు రాజకీయంగా అవకాశం ఇవ్వకుండా మోసం చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో రోటేషన్ పద్ధతిలో ఇప్పటి వరకు వికలాంగులకు లకు అవకాశం రాని మండలాలు చాలా ఉన్నాయి అని,అయినా కూడా వికలాంగుల సమాజాన్ని రాజకీయంగా సమాధి చేసే విదంగా నేటి ప్రకటన ఉందని,స్థానిక పోరులో వికలాంగులకు ప్రతినిధ్యం లేకుండా కుట్ర చెయ్యడాన్ని మేము పూర్తిగా ఖండిస్తున్నాం అని తెలిపారు. నేడు ప్రకటించిన స్థానిక రిజర్వేషన్ల ను పునః సమీక్షా చేసి నియోజకవర్గం లో ఎస్సిలకు జడ్పీటీసీ,ఎంపీపీ స్థానాలు కేటాయించాలని అధికారులను,ప్రజాప్రతినిధులను విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా స్థానికంగా ఉన్న అధికారులను కలిసి నియోజకవర్గంలో ఉన్న వికలాంగులకు జరుగుతున్న రాజకీయ అన్యాయాన్ని లిఖిత పూర్వకంగా వివరించడం జరిగింది అని,అయినా కూడా ఎస్సి లను గతంలో లాగానే అన్యాయం చేయడం సరికాదు అని తెలిపారు.

# టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం చేసిన ఎమ్మెల్యే

-స్వచ్ఛమైన జర్నలిజానికి నాంది పలకండి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27:





వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) వనపర్తి జిల్లా నూతన అధ్యక్షుడు డి.మాధవరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిజాయితీ నిబద్ధతతో వార్తలను సేకరించాలని ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛమైన జర్నలిజానికి నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు నా కొండ యాదవ్, కమల్ రెహ్మాన్, సహాయ కార్యదర్శి చిన్న రాజు, కోశాధికారి మన్యం, జిల్లా కమిటీ సభ్యులు బాలపాల రమేష్,బాలరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చీర్ల ఆంజనేయులు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రాజ్, కోశాధికారి అరుణ్, సంయుక్త కార్యదర్శి ఈశ్వర్ సాగర్, ప్రచార కార్యదర్శి ముంత రవి, అలీమ్, ఫారుక్ పటేల్, ముక్తార్, విష్ణు, చంద్రమౌళి, మన్యం, జియా, నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాచా హరీష్ కుమార్ పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్, ఉపాధ్యక్షులు మహేష్ సింగ్ సభ్యులు పాల్గొన్నారు

# ఎన్నికల హామీలు అమలు చేయని పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు

-స్థానిక ప్రజా సమస్యలపై పోరాడాలి

-ఎంసిపిఐ(యు) సంగెం మండల సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక



గత ఎన్నికల్లో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక విస్మరించిన పాలక పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు ఎంసిపిఐ(యు) సంగెం మండల సమావేశం కామ్రేడ్ మండల ఐలయ్య అధ్యక్షతన స్థానిక కుంటపెల్లి గ్రామంలో జరగగా దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలకు ఓట్లు సీట్లు అధికారంపై ఉన్నంత ప్రేమ ప్రజా సమస్యల పరిష్కారంపై లేకపోవడం దారుణం అన్నారు. అధిక వర్షాలు యూరియా కొరత పంట రుణాలు లేక రైతాంగం తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటుంటే కనీసం భరోసా కల్పించే పరిస్థితి కూడా లేకపాయనని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఆశాజనకమైన అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక అరాకోర అమలు చేసి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రజలకు ఉపయోగపడే హామీలను అమలు చేయకుండా దాటవేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వ వైఫల్యాలు అధిక వర్షాలతో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యాచరణ రూపొందించి సంబంధిత కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టి పరిష్కారానికి ప్రయత్నం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో సమస్యలతో పాటు అవినీతి అక్రమాలు దోపిడీ విపరీతంగా పెరిగిపోయాయని స్థానిక ఎన్నికల్లో అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా ప్రజలు సమయత్తం కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మంద రవి మండల కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ మండల నాయకులు గోనె రామచందర్ సోమిడి రవి జక్క అశోక్ రౌతు శ్రీను నాలం కొమురయ్య దుపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దాం

-సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ అప్పరాజుపల్లి ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం లో జరిగిన సదస్సులో ముఖ్య వక్తగా ప్రగతి శీల యువజన సంఘం ( పి వై ఎల్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కా,, జోగ రణదీర్ మాట్లాడుతూ... జ్యోతిరావు పూలే స్పూర్తితో కుల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ. 2025 సెప్టెంబర్ 24 నుండి 30 వరకు అవగాహన సదస్సులు, సభలు, ప్రదర్శనలు జరపాలని సిపిఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ పిలుపును ఇచ్చింది. ఈ పిలుపులో భాగంగా అప్పరాజుపల్లి గ్రామంలో కా,, జనార్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి,అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడని అన్నారు. మన దేశం ఎంతో అభివృద్ధి అయినదని అనుకున్నా! నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు జ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ చెందిన కా,, మన్నెం నారాయణ, కా,,బానోత్ బిక్కు, సోమ్లానాయకులు, కార్యకర్తలు అభిమానులు, వివిద వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

విప్లవ అభినందనలతో

కా,, పడిగ శ్రీను aikms జిల్లా కోశాధికారి. సీ పీ ఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ అప్పరాజుపల్లి గ్రామ కమిటీ.

# నిబద్ధత కలిగిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

-ఉద్యమకారుడు కి ఘనంగా నివాళులు కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)




తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమం తొలితరం ఉద్యమకారులు, క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు నిబద్ధత కలిగిన రాజకీయవేత మాజీ మంత్రి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొనియాడారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, అడ్వకేట్ పవన్,శ్యామ్,బంటి మొదలగు వారు పాల్గొన్నారు

# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా

-డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేంతవరకు ఉద్యమిస్తాం

-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

పాలకుర్తి/తొర్రూరు,(తెలంగాణ పత్రిక):

డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేవరకు పోరాటం ఆగదని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం 9వ రోజు డబల్ బెడ్ రూమ్ ల సాధన కోసం ఆర్డీవో ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్రూంలో లబ్ధిదారులతో మహాధర్నా జరిగింది. అనంతరం కార్యాలయం ఏవో కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం వారు స్పందించి మీరు ఇచ్చిన డిమాండ్లను కలెక్టర్ కు పంపిస్తామని పరిష్కారం అయ్యేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ ధర్నా అనంతరం జరిగిన సమావేశం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి. యాకుబ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, గత ప్రభుత్వం కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం పంచకుండా పేదలను మోసం చేసిందని ఐదు లక్షల డబుల్ బెడ్ రూములు కడితే రెండు లక్షల డబల్ బెడ్ రూమ్ లు మాత్రమే పేదలకు పంచారని వారు అన్నారు. ఈ ప్రభుత్వం గెలిచి రెండు సంవత్సరాల అయినప్పటికీ



కూడా పాత ప్రభుత్వ పద్ధతుల్లోనే పోతా ఉంది తప్ప, కొత్తగా ఈ ప్రభుత్వంలో పేదలకు వచ్చింది ఏమీ లేదని వారు ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులకు భూ పోరాటాలు , నిర్బంధాలు కొత్తేమి కాదని, రాష్ట్రంలో చాలా జిల్లా కేంద్రాలలో ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను పోరాటం చేసి పేదలకు సాధించి పంచిన ఘనత సిపిఎం పార్టీదని వారు ఈసందర్భంగా గుర్తుకు చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కోసం పేదలందరూ ఐక్యంగా ఉద్యమించాలని వారు అన్నారు. తొర్రూర్ లో 20084 ఇండ్లు కట్టి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ కూడా ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వానికి అధికారులకు పంచాలని సోది లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. తొర్రూర్ల పేదలు చేసే పోరా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటానికి జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ మద్దతు



ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేదలకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం స్పందించి డబల్ బెడ్ రూములు పంచకుండా పాత పద్ధతులను పోతే గత ప్రభుత్వానికి పట్టిన గత ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని పేదల ఆగ్ర ఆవేశాలకు లోన్ కావాల్సి వస్తుందని వారు ఈ సందర్భంగా వివరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి డబల్ బెడ్ రూమ్ లోని పంచాలని లేనియెడల ఆందోళన పోరాటాలను ఉధృతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సోమిరెడ్డి, దర్గయ్య, సాంబయ్య, యాకయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, సోమయ్య, జితేందర్, ఉమా గాని యాకయ్య , అమీర్, బొల్లం మమత, ధర్మయ్య,శోభ, షమీనా, వరలక్ష్మి, అరుణ, రేణుక, అమీనా భవాని గడల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, సెప్టెంబర్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సి ఎస్ ఐ చర్చి ఎదురుగా గల కొండ లక్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండ లక్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కొండ లక్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండ లక్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించిన మహనీయ నేత అని అన్నారు.



తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారని అని ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆయన చూపిన పోరాటపటిమ నేటితరానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, నాగరాజు, ఆజాద్, వినోద్, పవన్, జీవన్, శాంతయ్య, నరేష్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు షేర్ల రాములు, లక్ష్మి నర్సింలు, చాట్ల రాజేశ్వర్, సబ్బాని హరి, అవధూత నరేందర్ జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

వరంగల్ జిల్లా సెప్టెంబర్ 27, తెలంగాణ పత్రిక

శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డిలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 11 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి.



సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది.జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 11 స్థానాలకు గాను 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఖరారైన వరంగల్ జిల్లా జడ్పీటీసీ,ఎంపీపీ స్థానాల రిజర్వేషన్లు... వరంగల్:తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మొదటి అడుగు జిల్లాలో జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లు... 1.నర్సంపేట ఎస్టీ మహిళ 2.ఖానాపూర్ ఎస్టీ జనరల్ 3.వర్ధన్నపేట ఎస్.సి మహిళ జనరల్ 4.గీసుకొండ ఎస్.సి జనరల్ 5.నల్లబెల్లి బిసి జనరల్ 6.నెక్కొండ బిసి జనరల్ 7.రాయపర్తి బీసీ మహిళ 8.సంగెం బీసీ మహిళ 9.పర్వతగిరి బీసీ జనరల్ 10.దుగ్గొండి జనరల్ 11.చెన్నారావుపేట జనరల్ మహిళ ఎంపీపీ స్థానాలు... నర్సంపేట ఖానాపూర్ ఎస్టీ మహిళ రిజర్వుడ్ వర్ధన్నపేట గీసుకొండ ఎస్.సి మహిళ రిజర్వుడ్ దుగ్గొండి జనరల్ నల్లబెల్లి బీసీ జనరల్ నెక్కొండ బీసీ మహిళ సంగెం బీసీ జనరల్ పర్వతగిరి బీసీ జనరల్ రాయపర్తి బీసీ మహిళ చెన్నారవుపేట జనరల్ మహిళ గా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ప్రకటించిన అధికారులు....ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, జితేందర్, సెప్టెంబర్ 27:

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మంచిర్యాల, జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి వివరాలు సమర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్.



సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగిందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 4 ఎస్. సి., 7



బి. సి., 3 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 7 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం. పి. పి. కొరకు 2 ఎస్. టి., 4 ఎస్. సి., 7 బి. సి., 3 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 7 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర

-పోషించారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




నర్సాపూర్ ప్రతినిధి. సెప్టెంబర్.27తెలంగాణ దినపత్రిక

శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ110జయంతినిపురస్కరించుకునిఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ సాధనలో, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ చేసిన కృషి, నిస్వార్థ సేవలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో,)

తెలంగాణ రైతాంగ పోరాటంలో అజరామరమైన పోరాట యోధురాలు, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు స్థానిక వైర రోడ్డులో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్ గారు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, "ఐలమ్మ గారు కేవలం ఒక మహిళ మాత్రమే కాదు, తెలంగాణ రైతాంగ చరిత్రలో అణగారిన వర్గాల కంఠస్వరంగా, దళిత-బహుజన సమాజానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. ఆమె చేసిన పోరాటం వల్లే నేటి తరానికి హక్కులపై అవగాహన పెరిగింది. వెనుకబడిన వర్గాల సాధికారత కోసం ఐలమ్మ చూపిన మార్గమే మనకు ప్రేరణ" అని తెలిపారు. అలాగే, నేటి యువత ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం, అణచివేతలేని వాతావరణం నెలకొల్పడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, సమితి సభ్యులు పాల్గొని ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

సెప్టెంబర్ 27 కొణిజర్ల తెలంగాణ పత్రిక



ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం. తెలంగాణ రాష్ట్రం స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొనిజర్ల మండలం వారిగా 27 ఎంపీటీసీ స్థానాలు రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొనిజర్ల మండలంలో ఎంపీటీసీలు రిజర్వేషన్ వెల్లడించడంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది అధికార ప్రతిపక్ష పార్టీలు సై అంటే సైన్ గ్రామాలలో బరిలోకి దిగడం వల్ల యుద్ధ వాతావరణం నెలకొంది.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 27,తెలంగాణ పత్రిక:



తెలంగాణ జాతిపిత మన పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు లక్షెట్టిపేట మండల మరియు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మండలంలోని, పట్టణంలోని కుల బాంధవులు మరియు వివిధ బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘ నాయకులు లక్షెట్టిపేట పాత బస్టాండ్ సర్కిల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కట్ల చంద్రయ్య, వేముల రాజగురువయ్య, బండి రాయలింగు, బైరి శ్రీనివాస్, బొప్పు కిషన్, అంకం రమేష్, వేముల చందు, గాజుల రమేష్, ముస్కాం గంగన్న, బైరీ సత్యనారాయణ, పేరగాని శంకర్, హనుమండ్ల శంకర్, వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

## నర్సాయిగూడెం గ్రామంలో స్వస్తి నారి ప్రోగ్రాం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబరు 27.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసయ్య గూడెం గ్రామంలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ ప్రోగ్రాంను డాక్టర్ ఎం ఎల్ హెచ్ పి సీజును సమక్షంలో ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేసినారు. దాదాపు 65 మంది వరకు ఇందులో గ్రామ ప్రజలు పాల్గొని స్క్రీనింగ్ చేయించుకున్నారు. డాక్టర్ శోభ మేడం మాట్లాడుతూ ఇలాంటి ఆరోగ్య నీకి సంబంధించిన ప్రోగ్రాములకు గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరినారు. ఈ ప్రోగ్రాం లో ఆశ వర్కర్ రాని అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లలిత దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ

-ఘనంగా దేవి శరన్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటుచేసిన ఆలయ కమిటీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 27 ( తెలంగాణ పత్రిక)

ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నయిఆరవ రోజు శనివారం సందర్భంగా అమ్మవారు భక్తులకు లలిత దేవి అవతారంలో దర్శనమిచ్చన అమ్మవారు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయ0 కుంకుమార్చనలు చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఇంద్రసేనారెడ్డి మనీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ పూజల ప్రభాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై అవగాహన



సెప్టెంబర్ 27 ( తెలంగాణ పత్రిక)

రెంజల్ మండలం కల్యాపూర్ గ్రామంలో వాహనదారులు హెల్మెట్ వాడడం యొక్క ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు రెంజల్ ఎస్ఐ కె చంద్రమోహన్ తెలిపారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. వాహనాలను నెమ్మదిగా నడిపించాలని వారికి అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో బతుకమ్మ సంబరాలు..

సెప్టెంబర్ 27 ( తెలంగాణ పత్రిక)



శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులు శనివారం బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ కరస్పాండెంట్ ధర పెల్లి ప్రవీణ్ కుమార్ కార్యదర్శి ధర్పల్లి నవీన్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మన తెలంగాణ ఆత్మను ప్రతిబందించే గొప్ప పండుగని పేర్కొన్నారు బతుకమ్మ అనేది స్త్రీలు జరుపుకునే పూల పండుగ అని పేర్కొన్నారు. బతుకమ్మలో స్త్రీ శక్తి, సాంప్రదాయం, సంస్కృతి, తెలంగాణ గౌరవం ప్రతిబింబిస్తాయి అని అన్నారు. శ్రీ చైతన్య ప్రిన్సిపల్ అంబోజు మల్లేష్ మన తల్లులు పాడే బతుకమ్మ పాటలు మన చరిత్ర, మన సంస్కృతిని తరతరాలకి అందజేస్తున్నాయి. అందుకే ఈ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పండుగ ప్రకటించింది అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండల్ రెడ్డి, సంతోష్, మురళి, శైలేష్, పసల బాలరాజు, రఫీ,శ్రీకాంత్, దీపిక, హారికభవిత, అనూష, మమత, శ్రీలత పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహణ

-మహనీయునికి పూలతో నివాళులర్పించిన అదనపు ఎస్పీ బి సురేందర్ రావు

-మహనీయుని చేసిన సేవలను కొనియాడిన అదనపు ఎస్పి.

సెప్టెంబర్ 27, తెలంగాణ పత్రిక

తెలంగాణ మలిదశ తొలిదశ ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించిన ఉమ్మడి ఆదిలాబాద్ కు చెందిన దివంగత నేత మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు పాల్గొని మహనీయుని చిత్రపటానికి పూలతో నివాళు



లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు దేశ స్వాతంత్ర ఉద్యమంలోనూ పాల్గొని అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని దశల ఉద్యమాలలోను స్ఫూర్తిగా నిలిచారని అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి, డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపరెంటెంట్లు సులోచన, సంజీవ్ కుమార్, సీసీ కొండరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బీరప్ప స్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం 48వ డివిజన్ ఎఫ్ సి ఐ గోడౌన్ రోడ్డు నందు శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి గుడి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లే సాయి కిరణ్ సహకారంతో 250 మంది మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి వచ్చిన భక్తులకు , మాలలు ధరించిన భవాని స్వాములకు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ భోజడ్ల సత్యనారాయణ , ప్రసన్న కృష్ణ , ఎస్ కే రజ్జి ,



శ్రీనివాస్ నాయక్ , ఎస్ కే జహీర్ , వార శివ , శాసనాల తరుణ్ , సారంగపాణి , హరీష్ , జోగుపతి , ఉపేందర్ , మన్నే ఉపేందర్ ,



లింగస్వామి తదితరు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# నాన్ ఏసీ, ఏసీ బస్సు ప్రయాణికులకు లక్కీడ్రా బాక్సుల ఏర్పాటు

కామారెడ్డి, సెప్టెంబర్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి బస్టాండ్ నుంచి ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా లక్కీడ్రా బాక్సులు ఏర్పాటు చేసినట్లు కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ కుమార్ తెలిపారు. నేటి నుంచి వచ్చేనెల 6 వరకు సెమీ డీలక్స్, డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీ, అన్ని ఏసీ బస్సుల్లో ప్రయాణించే వారు తమ టికెట్? వెనకాల పేరు, ఫోన్ నంబరు రాసి కామారెడ్డి బస్ స్టేషన్?లో



ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్సుల్లో వేయాలని సూచించారు. నిజామాబాద్ రీజియన్ పరిధిలో లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ప్రయాణికులకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు, మూడో బహుమతి రూ.10వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తెలంగాణ కోసం తన పదవికే రాజీనామా చేసిన మహొన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చింతల శంకర్

కామారెడ్డి , సెప్టెంబర్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

క్విట్ ఇండియా ఉద్యమం, స్వతంత్ర ఉద్యమం, తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఆయన జయంతిని నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ తెలంగాణ తొలి, మలి దశ నికార్సైన ఉద్యమకారుడు, తెలంగాణ బాపూజీ, తెలంగాణకు అసలు సిసలు జాతి పిత మాజీ మంత్రి, మాజీ డిప్యూటీ స్పీకర్, తెలంగాణ కొరకు పదవులకు రాజీనామాలు చేసిన వ్యక్తులలో లక్ష్మణ్ బాపూజీ మొదటి వాడని, మొట్ట మొదటి తన ఎమ్మెల్యే



పదవికి రాజీనామా చేసి మంత్రి పదవిని త్యజించిన త్యాగశీలి, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన శ్రామికుడు తన 96వ యేట రక్తం గడ్డ కట్టె చలిలో ఢిల్లీలో తెలంగాణ కొరకు దీక్ష చేసిన ధీశాలి అన్నారు. సహకారోద్యమానికి నాంది పలికిన నాయకుడనీ, ఎన్నో రకాల సామాజిక సంఘాలను స్థాపించిన, బీసీ సంక్షేమ,సహకార సంఘాలకు మార్గనిర్దేశం చేసిన బీసీ కుల బాంధవుడు ఆచార్య కొండా లక్ష్మణ్ (తెలంగాణ) బాపూజీ కి ఆయన జయంతి సందర్భంగా బీసీ సంఘాలు,అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళులు అర్పించడం జరిగింది అని అన్నారు. ఈ క్రమంలో అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, బీసీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు సబ్బని ధర్మపురి, కృష్ణ హరి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ రాజేందర్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

-అంగన్వాడి టీచర్లు, ఆయాలకు ఏకరూప చీరల పంపిణీ

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ప్రాధాన్యతను తెలియజేస్తూ వారి ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీల సేవలు ప్రశంసనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పటాన్చెరు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. అంగన్వాడి శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 170 అంగన్వాడి సెంటర్లలో విధులు నిర్వర్తిస్తున్న 170 మంది టీచర్లు, 170 మంది ఆయాలకు రెండు జతల చొప్పున చీరలను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోషకాహార లోపంతో ఎదుగుదలలేని పిల్లల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని, తక్కువ బరువుతో పుట్టే పిల్లలు, బలహీనంగా ఉంటే గర్భిణీలు, మాత శిశు మరణాల సంఖ్య తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని తెలిపారు. అక్టోబర్ 10 వరకు జరగనున్న పోషకాహార వారోత్సవాలలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు పోషకాహార ప్రాధాన్యతను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు



చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐసిడిఎస్ సిడిపిఓ జయరాం నాయక్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.